హైదరాబాద్ వార్త



# సమరానికి సై

లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానం నుంచి పోటీపడే ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు కావడంతో ఎన్నికల వేడీ ఒక్కసారిగా పెరిగింది. ఇక ప్రచారం వేడెక్కనుంది. బిజెపి నుంచి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నుంచి సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి.పద్మారావుగౌడ్, కాంగ్రెస్ నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బరిలో నిలిచారు. ఎన్నికల్లో తలపడే ప్రత్యర్థులు ఎవరనేది తేలడంతో అధికార, విపక్ష పార్టీలు ఇక ప్రజాక్షేత్రంలో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నాయి.

పార్టీలో తమ కేడర్‌ను సిద్ధం చేస్తూ ప్రజామద్దతు కోరే పనిలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అభ్యర్థులు పట్టు పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి తీరేందుకు వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నారు.







## కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్‌లో ఎన్నికల వేడి

## ఎంపి అభ్యర్థులు తేలడంతో పోటాపోటీ

## ప్రజాక్షేత్రంలో ఢీకొట్టేందుకు అభ్యర్థుల రెడీ

సికింద్రాబాద్ ముఖచిత్రం

హైదరాబాద్, మార్చి 24 ప్రభాతవార్త : సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో 2014, 2019 ఎన్నికల్లో బిజెపినే గెలుస్తూ వస్తోంది. దీంతో ఆపార్టీకి చెక్ పెట్టేందుకు బలమైన అభ్యర్థులను బరిలోకి దింపాలని కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలు వ్యూహాలు పన్నాయి. అందుకనుగుణంగానే బిఆర్‌ఎస్ పార్టీ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా ఉన్న పద్మారావుగౌడ్‌ను పోటీకి దింపారు. సికింద్రాబాద్ నుంచి నాలుగు సార్లు పద్మారావుగౌడ్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మరోవైపు మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్, కిషన్‌రెడ్డికి గట్టిపోటీ ఇవ్వగలరనే ఉద్దేశంతో కాంగ్రెస్ ఎంపిక చేసిందనే వాదన ఉంది. మరోవైపు ఈ ఇద్దరూ ఓడిపోయినా ప్రత్యేకంగా వారికి వచ్చిన నష్టం ఏమీ లేదు. వారి ఎమ్మెల్యే పదవులు వారికి ఉంటాయి. ఎంపిగా గెలిస్తేనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఏదైమైనా కేంద్ర మంత్రి వర్సెస్ ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య పోటీ రసవత్తరంగా కానుంది.

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీలో జోష్ ఎక్కువగా కనిపిస్తుంది. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు పథకాలు అమలు చేసినందుకు తమకే మద్దతు ఉంటుందనే ధీమాతో పార్టీ నాయకులు ఉన్నారు. దీనికితోడు ఆర్థిక, రాజకీయంగా బలంగా ఉన్న దానం నాగేందర్‌ను బరిలోకి దించడంతో కచ్చితంగా గెలుస్తామనే నమ్మకంతో ఉన్నారు. మరోవైపు రాష్ట్రంలో అధికా రంలో ఉన్న పార్టీ కావడంతో పాటు సిట్టింగ్ ఎమ్మె ల్యే కావడం కలిసివచ్చే అంశంగా చెప్పుకుం టున్నారు. దీంతో కేడర్‌లో ఉత్సాహం, ప్రజల్లో కాంగ్రెస్ ఓటు బ్యాంకు నేపథ్యంలో విజయం తథ్యమనే భావిస్తున్నారు. అయితే దానంకు టికెట్ ఇవ్వడంపై సొంత పార్టీలోనే కొందరు నాయకుల్లో అసంతృప్తి మిగిలి ఉంది. వీరంతా అసంతృప్తిని వీడి పార్టీ ప్రకటించిన అభ్యర్థికి మద్దతు తెలిపి గెలుపు కోసం పనిచేయాల్సి ఉంది. ఈ క్రమంలో గ్రూపు విభేదాలు దానం గెలుపుపై ప్రభావితం చేసే అవకాశం లేకపోలేదు. ఇక బిఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు ఆపార్టీ ఎమ్మెల్యేల బలం అదనంగా కలిసివచ్చే అవకాశాలు లేకపోలేదు. దీనికి తోడు ఆయన ఛరిస్మా, నగర వ్యాప్తంగా ప్రజలతో నేరుగా ఉన్న పరిచయాలతోపాటు రాజకీయాలకు అతీతంగా ఆయనకున్న సంబంధాలు కలిసివచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆయన అభ్యర్థిత్వం ఖరా రైన నుండి మోండాలోని ఆయన నివాస ప్రాంతం జనంతో కిటకిటలాడుతున్నాయి. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి అందరికంటే ముందే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సుమారు లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను ఇప్పటికే చుట్టివచ్చారు. కేంద్రంలోని ప్రధాని మోదీ చరిష్మా, బిజెపి విధానాలు, హిందుత్వ ఎజెండాతో కమలం పార్టీ గెలుపుపై ఆశలు పెట్టుకుంది. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే పార్లమెంటు ఎన్నికల్లో తమకు మద్దతు పెరుగుతుందనే ధీమాలో ఉన్నారు. ఇందుకోసం ఓటర్లు, యువత, హిందూ ఓటు బ్యాంకుపై ప్రధానంగా ఆధారపడుతూ వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నారు.

# ఉస్మానియా ఆసుపత్రి పాత భవనానికి తాళం

## తాళం వేసి ఆరు సంవత్సరాలైనా.. పట్టించుకునే వారేలేరు

ఈఆసుపత్రిలో ఉన్న 1168 పడకలలో 363 పడకలు సూపర్ స్పెషాలిటి, 160ఎమర్జెనీ, 685 సాధారణ పడకలలో రోగులకు వైద్యసేవలు అందిస్తున్నారు. కాగా ఆసుపత్రిలో ప్రొఫెసర్లు 60పైగా ఉన్నారు. 190మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు,300పైగా నర్సింగ్‌స్టాఫ్, 250మంది హౌస్‌సర్జన్లు, నాన్‌గజిటెడ్ ఉద్యోగులు, నాలుగవ తరగతి ఉద్యోగులు సుమారుగా 300మంది ఉంటారు. 200పైగా నర్సింగ్ విద్యార్థులు రోగులకు సేవలను అందిస్తున్నారు. పేదోడికి తెలంగాణలో వైద్యం అందాలంటే గగనంగా మారింది. ఏవార్డు ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి నెలకొంది.

అఫ్జల్‌గంజ్, మార్చి 24 ప్రభాతవార్త: ఉస్మానియా ఆసుపత్రి వైద్యవడిలో లక్షలాదిమంది రోగులకు వైద్యసేవలను అందించింది. మరి ఎంతో మంది వైద్యులను ప్రొఫెసర్లను తీర్చిదిద్దిన ఘతన ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉస్మానియా ఆసుపత్రి అభివృద్ధి చెందుతుందని అటు వైద్యులు, ఉద్యోగులు, ప్రజలు ఆశపడ్డారు. నాటి ప్రభుత్వం పుణ్యమంటూ ఆసుపత్రి పాతభవానికి తాళం ఆనాలో సంకెళ్ల అనాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. సుమారు150 సంవత్సరాల ఘనత చరిత్ర ఉన్న ఉస్మానియా ఆసుపత్రికి తాళ్లాల సంకెళ్ల వేసి ఆరుసంవత్సరాలపైగా దాటింది. ఆరుసంవత్సరాల క్రితం భారీ వర్షం రావడంతో ఆసుపత్రిలోని కొందరు కావాలని ధర్నాలు, నిరసనలు చేసి తాళ్లాలు వేయడానికి కారణమైయ్యారు. దాదాపు 145 సంవత్సరాలుగా నిజాం హాయంలో నిర్మించిన భవనంలో రోగులకు సీనియర్ వైద్యులు, జూనియర్ వైద్యులతోపాటు అధికారులతోపాటు సిబ్బంది వైద్యసేవలను అందించే వారు. కళాకళాడే ఆసుపత్రి నిరుపయోగం ఉంది. భవనంపై పిచ్చిమొక్కలు, పెచ్చులూడుతున్నాయి. పాత భవనం ముందు పార్క్‌కూడా ఆనవాళ్లు కోల్పోయింది. రోగులు, రోగిసహాయకుల,వైద్యులు, వైద్యాధికారులు,సిబ్బంది సందడిలేక పోవడంతో పాతభవనంలో మూగబోయింది. అక్కడ వైద్యులు, రోగులు కనిపించడంలేదు. నిర్మానుషా ప్రాంతంగా మారింది. ఇదండి మన పాలకులు అవలంభించిన తీరు. ఉన్న ఆసుపత్రి భవనానికి మరమ్మత్తులు చేయకుండా, చివరకు మనషి ప్రాణం తీసిన మృతదేహం ఏవిధంగా మారుతుంతో ఆ మాదిరిగా ఆసుపత్రి భవనం జీవచ్ఛవం లాగ మిగిలించారు. ఈ పాపంలో నాటి పాలకులనుంచి నేటి పాలకులకు వరకు పేదవాని ఆసురు, ఉసురులు తప్పక తగులుతుంది. ఒపిభవనం, కులీకుత్‌బ్‌షా భవనంలో సరుదుబాటు చేసి రోగులకు వైద్యసేవలు అందిస్తున్నారు. వైద్యు ల పర్యవేక్షణ, రోగులు, రోగి సహాయకులు చప్పుళ్లు లేకుండా తాళ్లాలు వేసి మూగ బోయించారు. హెరిటేజ్ భవనం కావడంతో గత ప్రభుత్వం కూల్చి వేసి టవర్లు కట్టిస్తామని మాజీముఖ్యమంత్రి కెసిఆర్ ఏడు సంవత్సరాల క్రితం చెప్పడంతో కొందరు నిజాం భవనాన్ని కూల్చివేయద్దని కోర్టులో కేసు వేశారు. ప్రస్తుతం న్యాయస్థానంలో కేసు నడుస్తుంది. నిజాం భవనంతోపాటు హెరిటేజ్ భవనం కావడంతో చార్మినార్ యూనాని ఆసుపత్రిభవనానికి ఏ విధంగా మరమ్మత్తులు చేసి రోగులకు అందుబాటులో తీసుకువచ్చారో... అదే విధంగా ఘనత చెందిన ఉస్మానియా ఆసుపత్రి భవనానికి మరమ్మత్తులు చేయిస్తే మరో30సంవత్సరాల వరకు ఎలాంటి రోగులకు అందుబాటులోకి తీసుకువచ్చి వైద్యులు రోగులకు వైద్యసేవలు అందించడానికి ఆస్కారం ఉంటుందని ఇంజనీరింగ్ అధికారులు అంటున్నారు. ఆసుపత్రిలో శ్లాబ్ వేసి కొత్త విద్యుత్ వైరింగ్, డ్రైనేజీ పైపులైన్లతోపాటు మంచినీటి నిర్మాణ పనులు అభివృద్ధి పనులు చేయిస్తే అందుబాటులోకి వస్తుంది. ఆసుపత్రి భవనాన్ని పూర్వవైభవం వస్తుంది. ప్రభుత్వం ఈదిశగా ఆలోచించాల్సిన అవసరం, భాధ్యత ఎంతైనా ఉంది.

## ఎంపీ అసదుద్దీన్ కారుపై రూ.10,485 పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు

హైదరాబాద్, మార్చి 24 ప్రభాతవార్త: ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వినియోగిస్తున్న కారుపై రూ.10,485 పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు ఉన్నా యి. టీఎస్11ఈవీ 9922 నంబరు డిఫెండర్ వాహనంపై 2021 నుంచి ఇవి పెండింగ్‌లో ఉన్నాయి. 2021 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం రెండు సార్లు చలాన్లు రాయితీపై చెల్లించేందుకు అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. ఔటర్ రింగ్‌రోడ్డుపై ఓవర్ స్పీడ్‌తో వెళ్లడంతో ఎంపీ వాహనంపై ఈ చలాన్లు విధించినట్లు తెలుస్తోంది.

## డీజిల్ స్మగ్లింగ్‌ను ఛేదించిన సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు

శేరిలింగంపల్లి, మార్చి 24ప్రభాతవార్త: నగరశివార్లలో గుట్టుచప్పుడు కాకుండా డీజిల్‌ను స్మగ్లింగ్ చేస్తున్న ట్యాంకర్‌తో పాటు ఆరుగురిని సైబరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు డీజీల్ స్మగ్లింగ్ చేస్తున్న ట్యాంకర్‌ను గుర్తించారు. గచ్చిబౌలి, శంకర్‌పల్లి తదితర ప్రాంతాలల్లో పెద్దట్యాంకర్ నుంచి చిన్న ట్యాంకర్‌లోకి డీజీల్ మార్చుతుండగా పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కర్ణాటకాలోని చించోలిలో రూ.85.75 లకు కొనుగోలు చేసి హైదరాబాద్‌లోని పెట్రోల్‌బంక్‌లలో తక్కువ ధరకు లోకల్ వ్యాపారులకు అమ్ముతున్నట్లు తేలింది. వాహనన యజమానులు, ఇసుక లారీ యజమానులకు రూ.92 నుంచి 94 రూపాయల వరకు బిల్లులు లేకుండా డీజీల్ అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు. కర్ణాటకలో తక్కువ ధరకు డీజీల్‌ను కొనుగోలు చేసిహైదరాబాద్‌లో అధిక ధరకు అమ్ముతున్న ముఠా సభ్యులు ఆరుగురిని పోలీసులు అరెస్ట్‌చేశారు. వారి వద్ద నుంచి దాదాపు 14లక్షల విలువ గల 15వేల లీటర్ల డీజెల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఓటీ పోలీసులు తెలిపారు.

## బాలుడిని కిడ్నాప్‌కు యత్నించిన మహిళలను అరెస్టు చేసిన పోలీసులు

తార్నాక, మార్చి 24 ప్రభాతవార్త: బాలుడిని కిడ్నాప్ చేసేందుకు యత్నించిన మహిళను అరెస్టు చేసిన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్‌పెక్టర్ రాజేందర్ కథనం ప్రకారం. మహబూబ్‌నగర్ వనపర్తి బాలానగర్ ఫిరోజ్‌గూడాకు చెందిన శాంతి (35) అనే మహిళ కల్లుకు బానిసై గత కొంత కాలంగా మతిస్థిమితం లేకుండా వ్యవహరిస్తుందు. ఇదిలా ఉండగా మాణికేశ్వరీనగర్ బస్తీలో రాత్రి 6 ఏండ్ల వయస్సు గల బాలుడు నడుచుకుంటూ వెళ్లుతుండగా ఆమె అతనిని పట్టుకొని కిడ్నాప్ చేసి తీసుకెళ్లుతుంది. ఇది చూసిన స్థానికులు వెంటనే 100 నెంబర్‌కు డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అమెను పట్టుకొని బాలుడిని రక్షించారు. దీంతో బాలుడి తల్లి, తండ్రుల ఫిర్యాదుతో ఆమెను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## సహజమైన రంగులనే వాడాలి

### ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్



అఫ్జల్‌గంజ్, మార్చి 24 ప్రభాతవార్త: హోలీ పండుగ సందర్భంగా ప్రజలు సహజ రంగులను మాత్రమే చల్లుకోవడంతో ద్వారా ఎలాంటి ఇబ్బందులకు గురికారని ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ సూచించారు. హోళిపండుగ ను పురస్కరించుకుని ప్రజలు సంతోషం కోసం చల్లుకునే రంగుల మూలంగా ఆరోగ్యానికి ఇబ్బంది ఏర్పడే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రజలుతమ అరోగ్యానికి హాని కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రంగులు చల్లుకునే సమయంలో తలకు కొబ్బరినూనె పూసుకోవాలని, కంటికి తగలకుండా రంగులు పూసుకోకవాలన్నారు. లేని పక్షంలో కొద్ది సేపు సంతోషంతో జీవితాం పాశ్చాతాపం పడవలసి వస్తుందన్నారు. హోళి పండుగ సందర్భంగా ప్రజలు అధిక రసాయనాలు ఉన్న రంగులను వాడుటం తగ్గించాలన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లలో లభించే రంగులలో అధిక శాతం రసాయనాలు కలిసి ఉంటాయన్నారు. రంగులు చల్లుకోవడం ద్వారా అంధత్వం, చర్మవ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రకృతి సిద్ధంగా దొరికే రంగులను వాడుకుని పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలన్నారు

### హోలీ పండుగ సందర్బంగా తీసుకునే జాగ్రత్తలు

- చర్మానికిహాని కలిగించే రంగులు తలపై పడకుండా టోపి లేదా ఇతర ఎలాంటి రక్షణ సాధ్యమైన వస్తువును ధరించాలి
- రోడ్డుపై వెళ్లేటప్పుడు ఒక్కసారిగా అక్కడున్న గుంపు మీదకు పరిగెత్తకండి, వెంట క్లాత్‌ను ఉంచుకోవాలి
- రంగును అప్పటికప్పుడు తుడిపెయ్యడం వలన చివరకు క్లీన్ చేసుకునేటప్పుడు పెద్దగా శ్రమ ఉండదు
- మత్తుపదార్థాలు సేవించకుండా హోళి అడితే బాగా ఎంజాయ్ చేయవచ్చును
- రసాయనాలు కలిసిన రంగులు వాడకుండా సహజ సిద్ధమయిన రంగులు వాడండి
- చర్మంపై రంగుల్లో ఉండే రసాయనాలు ప్రభావం చూపకుండా అలివ్ అయిల్ లేదా కొబ్బరినూనె రాసుకుంటే మంచిది
- రంగులు పోవడానికి చర్మాన్ని గట్టిగా రుద్దకండి. అయిల్‌ను రాసాక పాలతో నెమ్మదిగా రంగును తుడిపే ప్రయత్నం చేయండి
- రహదారులపై వెళ్లే వాహనాదారులపై రంగులు చల్లకండి. అందుకు కార్లను నడిపే వారు అద్దాలను పూర్తిగా మూసుకుని నడుపుకోవాలన్నారు
- సాధ్యమయి నంత వరకు ముఖంపై రంగుపడకుండా జాగ్రత్తపడండి. తప్పనిసరి పరిస్థితుల్లో దొరికితే దొరికితే మీ కళ్ళను పెదాలను పూర్తిగా మూసి వేయండి

# కనిపిస్తే.. కరుస్తున్నాయి

### ఆగని కుక్కల దాడులు ▼ 23 రోజుల్లో 2,232 కేసులు



వీధికుక్కలు వీర విహారం సృష్టిస్తున్నాయి. మొన్నటికి మొన్న వీధి కుక్కల దాడిలో ఓ పసిబాలుడు మృతి చెందగా, అంతకు ముందు అంబర్‌పేటలో నాలుగేళ్ల బాలుడు కుక్కల దాడిలో మృతిచెందిన విషయం తెలిసిందే. అంతేకాకుండా.. కొన్ని చోట్ల మనుషులపై ఎగబడి దాడికి పాల్పడుతున్నాయి. జంటనగరాల్లో కుక్క కాటు కేసులు విపరీతంగా పెరుడుతున్నాయి. కేవలం ఫీవర్ ఆస్పత్రిలో ఈ నెలలో 2,232 కేసులు నమోదయ్యాయి. దాదాపుగా రోజుకి 80 నుంచి 100 కేసులు నమోదవుతున్నట్లు అధికారుల చెబుతున్నారు.

హైదరాబాద్, మార్చి 24 ప్రభాతవార్త : కుక్క కాటు వల్ల రేబిస్ వ్యాధి సోకితే మరణం తప్పదు. రేబిస్‌కి చికిత్స లేదు. అయితే ఫీవర్ ఆస్పత్రిలో వారానికి రెండు రేబిస్ కేసులు నమోదు అవుతున్నాయి. వీధి కుక్కల వల్ల ఎక్కువగా కుక్కకాటుకు గురవుతున్నారు. జనా ల్లో కుక్కకాటుకు వ్యాక్సిన్ ఉందనే అవగాహన లేకపోవడమే మరణాలు సంభవిస్తున్నాయని అంటున్నారు వైద్యులు. నగరంలో రేబిస్ వార్డు కేవలం ఫీవర్ ఆస్పత్రిలో ఉంది. ఇక్కడ ఎప్పటికీ రేబిస్ పేషంట్స్ అడ్మిషన్ జరుగుతూనే ఉన్నా యి. ఇది రేబిస్ వ్యాధికి దారితీస్తుంది. చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకంగా పరిణమిస్తుంది. వీధికుక్కల బెడదను నియంత్రించడంలో ప్రభు త్వాలు సమర్థవంతమైన చర్యలు అమలు చేయడంలో విఫలమయ్యాయనే ఆరోపణలు వినిపిస్తుంటాయి. కుక్కల నియంత్రణకు జిమెచ్ ఎంసి శ్వాత పరిష్కార చర్యలు చేపడుతోన్న దాఖలాలు లేవు. కుక్కల సంఖ్య తగ్గించేందుకు కీలకమైన బర్త్ కంట్రోల్ ఆపరేషన్లలో అదే ఆలసత్వం కనిపిస్తోంది. అధికారిక లెక్కల ప్రకారం గ్రేటర్‌లో 5.75లక్షల కుక్కలుండగా.. కనీసం 50 శాతం స్టెరిలైజేషన్ కూడా జరగలేదు. యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ జరిగిన కుక్కల సంఖ్య ఇంచుమించుగా అంతే ఉంటుం ది. కుక్కలకు సంబంధించిన నియంత్రణ ఒక్కటే మార్గం. కానీ ఆ నియంత్రణ సక్రమంగా లేకపోవడంతో ఈ సమస్య ఎదురవుతుంది. కుక్కల నియంత్రణ ఆపరేషన్‌లు చేస్తున్నా మంటూ భారీగా లెక్కలు చెప్తూ నిధులను ఖర్చు చేస్తున్నారు. కానీ ఫలితం లేదు. ముఖ్యంగా వీటి ప్రత్యేకమైక లెక్కలంటూ లేకపోవడం, ప్రశ్నించే పరిస్థితి లేకపోవడంతో నిధులు భారీగా ఖర్చు అవుతున్నాయి. జిహెచ్‌ఎంసి పరిధిలో కుక్కలను పట్టుకోవడం, వాటికి శస్త్ర చికిత్సలు చేయడం కోసం పెద్ద యంత్రాంగం ఉంది. దీనికి కోట్లాది రూపాయల బడ్జెట్ కేటాయించడంతో పాటు కుక్కలను నియంత్రించేందుకు ప్రతి సర్కిల్‌లో వెటర్నరీ అధికారితో పాటు సిబ్బంది సైతం ఉన్నారు. ఫోన్ చేసిన తరువాత వచ్చి కుక్కలను పట్టుకుని వెళ్లేవారు, కానీ ఇప్పుడు మిగతా సిటీ 3వ పేజీలో

# సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్‌ఎస్‌దే

## మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తిగా వ్యతిరేకత

- సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్
- గ్రేటర్ అభివృద్ధి కోసం ఎంతో చేశాం
- సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాం
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రభుత్వంపై పూర్తిగా వ్యతిరేకత
- వేలాది తరలివచ్చిన అభిమానులు, పద్మారావుకు అభినందనలు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సికింద్రాబాద్ బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థి పద్మారావు, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్లు

అడ్డగుట్ట, మార్చి 24 ప్రభాతవార్త: సికింద్రాబాద్ పార్ల మెంట్ సీట్‌ను బిఆర్‌ఎస్ కైవసం చేసుకుంటుందని ఆ పార్టీ అభ్యర్థి పద్మారావు గౌడ్ తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పద్మారావు గౌడ్‌కు టికెట్ ఖరారు చేయడంతో ఆదివారం బిఆర్‌ఎస్ కార్యకర్తలు, అభిమానులు మోండా మార్కెట్ టకార బస్తీ లోని ఆయన నివాసానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో అప్పటి సిఎం రాష్ట్రం కోసం, గ్రేటర్ అభివృద్ధి కోసం ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అదే విధంగా కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. పార్ల మెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు బిఆర్‌ఎస్ కైవసం చేసుకుంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఆ ప్రభు త్వంపై పూర్తిగా వ్యతిరేకత వచ్చిందన్నా రు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేర్ వెంకటేశ్, మాగంటి గోపినాథ్, మాజీ మంత్రి మహమూద్ అలీ, కార్పొరేటర్లు సామల హేమ, విజయ్ కుమార్‌గౌడ్, మన్నె కవిత, సునీత శైలజా, బిఆర్‌ఎస్ నాయకులు వసంత, మీనా భాస్కర్‌లతో పాటు వేలాది మంది కార్యకర్తలు పాల్గొని బిఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు శాలువలు కప్పి పూల మాలలతో ఘనంగా సత్కరించారు.



కూకట్‌పల్లిలో హోలీ వేడుకల్లో రంగులు చల్లుకుంటున్న మహిళలు

## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

చిక్కడపల్లి, మార్చి 24 ప్రభాతవార్త: ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రామ్‌నగర్ మాజీ కార్పొరేటర్, బిఆర్‌ఎస్ సీనియర్ నేత వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్, అపోలో హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించింది. వైద్యుల సహకారంతో జరిగిన ఈ శిబిరంలో పలువురు వైద్యులు పాల్గొని పరీక్షలను నిర్వహించి ఆరోగ్య సలహాలను అందించి.. ఉచితంగా మందులను అందించారు.



## పార్లమెంట్, కంటోన్మెంట్
## ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది : మైనంపల్లి


కంటోన్మెంట్ కాంగ్రెస్ ముఖ్య నేతలతో సమావేశమైన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మైనంపల్లి, శ్రీగణేష్, వెన్నెల

కంటోన్మెంట్, మార్చి 24 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో, మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని వికారాబాద్ జిల్లా జెడ్పీ చైర్మన్, మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావ్‌లు తెలిపారు. ఆదివారం కంటోన్మెంట్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే సిఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేశారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ సీట్‌ను 2 లక్షల మోజార్టీతో విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు ఎన్.శ్రీగణేష్, డాక్టర్ వెన్నెల గద్దర్, మర్రి అమరేందర్ రెడ్డి, ముప్పిడిగోపాల్, జై.ప్రకాశ్, రంగ రవిందర్ గుప్త, నక్క ప్రభాకర్, రామ్‌చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## రచయితలు సమాజం పట్ల ప్రముఖ పాత్రను పోషించాలి

సైఫాబాద్, మార్చి 24 ప్రభాతవార్త: తెలంగాణ రచయితల సంఘం సమాజం పట్ల ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కె.శివారెడ్డి కొనియాడారు. బాధ్యతాయుతమైన పాత్రను నిర్వహిస్తున్న ఈ సంఘం అనేక రచనలు చేపడతున్నదని, ఉద్యమాలకు ఉపిరి పోస్తున్నదని ఆయన చెప్పారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రచయితల సంఘం జంటనగరాల శాఖ వార్షికోత్సవ సభలలో ఆయన ప్రసంగించారు. సమాజ హితం కోసమే రచయితలు తమ వంతు బాధ్యతను తప్పక పోషించాలని ఆయన సూచించారు. ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత తెలంగాణ అస్థిత్వ క్షీణిత ఉండి ప్రమాదంలో పడిందని, తెలంగాణ చిహ్నాలు ఏమిలేనితనం సాహిత్య సంస్థలు ఏమి చేయాలన్నారు. మరో తెలంగాణ చైతన్యోద్యమం, తెలంగాణ సాంస్కృతిక రంగం, లక్ష్యాలను ఆదర్శాలను కాపాడాలని ఆయన సూచించారు. ఈ సభలలో తెలంగాణ రచయితల సంఘం రా ష్ట్ర అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం, కందుకూరి శ్రీరాములు, విరాహత్‌అలీ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళల కృషి : కె.యం.ప్రతాప్


ప్రతాప్‌ను కలిసిన స్థానిక ప్రజలు

పేట్ బషీరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళల కృషి చేస్తానని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ పేర్కొన్నారు. ఆదివారం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ ముద్దాపురం కాలనీ శ్రీ ముద్దాపురం కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ప్రతాప్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ నుండి కుత్బుల్లాపూర్ మెయిన్‌రోడ్డు వరకు రోడ్డు వేయించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారులతో చర్చించి, ప్రజా సౌకర్యార్థం త్వరలో రోడ్డును వేయిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముద్దాపురం కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ కమిటీ సలహాదారులు కృష్ణారెడ్డి, ప్రధాన సలహాదారులు వెంకటేష్, అధ్యక్షులు జంగయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి ధనంజెయుడు, ఉపప్రధాన కార్యదర్శి శ్రీరామ్, కార్యనిర్వహక కార్యదర్శి శ్రీహరి, సుధాకర్, కోశాధికారి హేమంత్, కార్యవర్గ సభ్యులు రాజేష్, సాయికుమార్, జగన్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, మార్చి 24, ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 26న కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా మల్కాజగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జీ, రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మల్కాజగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిలు విచ్చేయిచున్నందున ఆ సమావేశం విజయవంతం చేయడం కోసం ఆదివారం కుత్బుల్లాపూర్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మలా ్కజగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్, ఎన్ఎంసి ప్రెసిడెంట్ బాచుపల్లి కార్పోరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, ఎన్ఎంసి మైనార్టీ చూర్మన్ అంజద్, శివకుమార్ పాల్గొన్నారు.

## భూదేవి సహనానికి మారుపేరు స్త్రీ : డా. కె.వి.రమణాచారి


శ్రీధాత్రి పురస్కార స్వీకర్తలతో డా. కె.వి.రమణాచారి

నాంపల్లి, మార్చి 24 ప్రభాతవార్త : యావత్ ప్రపంచాన్ని ఎంతో సహనంతో మోస్తున్న భూమాత, అంతే సహనంతో భూదేవికి మారుపేరుగా ఒక తల్లి, సహోదరి, సహ ధర్మచారిణిగా కుటుంబాన్నే కాకుండా గ్రాహకశక్తి, సమర్థత, ధ్యేయంతో నేటి సమాజంలో మాతృ భూమి పేరుప్రతిష్టల కోసం, సర్వోత్తమస్థితికి తనవంతు అహర్నిశలు పాటుపడుతున్న మహిళలను గౌరవించుకోవడం భారతీయ సంప్రదాయమని విశ్రాంత ఐఎఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వ పూర్వ ముఖ్యసలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆరవ వార్షికోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను రెడ్‌హిల్స్‌లోని డా. కె.వి.రమణాచారి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణిఆరు సంవత్సరాలు ఎన్నోరకాల సామాజికసేవలను నిర్విరామంగా సాగిస్తూ నేడు వివిధ రంగాల్లో ప్రతిభావంతులైన మహిళలు కార్టూనిస్టు పద్మ, సృజనాత్మకంలో కె.దివ్యతేజస్వి, ఈతలో క్వీన్ విక్టోరియా, బాల్కనీ మేకేవర్ హేమలత, వీడియో జర్మలిస్టు జి.మల్లీశ్వరిలను శ్రీధాత్రి పురస్కారాలతో, సమాజ అభ్యున్నతికి పాటుపడుతున్న పత్రికా విలేకరులకు ఆత్మీయసత్కారం కావించి పదిమందిలో గుర్తింపు పొందినవారు మున్ముందు మరింతగా ఆత్మవిశ్వాసం కష్టపడి పనిచేస్తారని అభిప్రాయపడ్డారు.

## బిజెపిలోకి బిఆర్ఎస్ ఫతేనగర్ డివిజన్ ఇంచార్జీ


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఈటెల రాజేందర్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 24, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుండి ఒకొక్కరు చొప్పున బిజెపిలోకి వలసలుగా వెళ్తున్నారు. ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గం లోని ఫతేనగర్ డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ భగవంతు రెడ్డి తన అనుచరులతో పెద్ద ఎత్తున బిజెపిలో చేరారు. కూకట్‌పల్లి అసెంబ్లీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కూకట్‌పల్లి బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావుల ఆధ్వర్యంలో మల్కాజగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ వారికి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. భగవంత్‌రెడ్డితో పాటు ఆయన అనుచరులు సూర్యానారాయణ, రాములు, మోహన్‌రెడ్డి, రాజు, అప్పయ్య, శ్రీనివాస్, బ్రహ్మయ్య, లింగం, అనిల్, అచ్చయ్య, అప్పన్న, తిరుపతి, సత్యనారాయణ, శంకరయ్య, కుమారస్వామి, సంజయ్, శ్రీనివాస్, శ్రీధర్, వెంకట్, రమేస్‌లు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు ప్రదీప్‌రావు, పాపయ్య, సూర్యప్రకాష్‌రావు, శ్రీకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


మిత్ర మండలి సభ్యులతో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి,మాజీ శాసన సభ్యులు ప్రేమ్‌సింగ్‌రాథోడ్

## కేన్సర్ స్కినింగ్ అడ్వాన్ హెల్త్ చెకప్ క్యాంప్ ప్రారంభం

గన్‌ఫౌండ్రి, మార్చి 24 ప్రభాతవార్త: రాంకోఠిలోని కచ్చి భవన్‌లో కచ్చిమిత్రమండలి ఆద్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన క్యాన్సన్ స్కినింగ్ అడ్వాన్ హెల్త్ చెకప్ క్యాంప్‌ను కేంద్రమంత్రి, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం కచ్చి మిత్రమండలి సభ్యులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ప్రేమ్‌సింగ్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద జర్నలిస్టులను ఆదుకుంటాం : సత్యం గౌడ్, చందు

అడ్డగుట్ట, మార్చి 24 ప్రభాతవార్త: జర్నలిస్టుల ఆర్థిక ఇబ్బందులతో, అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టుల కుటుంబాలను ఆధుకునేందుకు జర్నలిస్టులు ముందుకు రావాలని భాగ్యనగర్ జర్నలిస్టు యూనియన్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు సత్యం గౌడ్, మున్నూర్ చందులు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చెర్ల ప్రాంతానికి చెందిన మన ప్రాంతం పత్రిక రిపోర్టర్ శ్రీకాంత్ పటేల్ సంవత్సరం నుంచి పక్షవాతంతో బాధపడుతున్నాడు. అతని ఆర్థిక స్థితి గతులను ఆర్థం చేసుకొని భాగ్యనగర్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో 22 వేల రూపాయలతో పాటు బియ్యం వంటి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జర్నలిస్టు యూనియన్ ప్రతినిధులు బోనగిరి నరేశ్, విజయ్‌కుమార్ రెడ్డి, రమేశ్, కల్పన, పాషా తదితరులు పాల్గొన్నారు.

## సాయినగర్ బస్తీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి: కృష్ణవేణి


బస్తీవాసులతో మాట్లాడుతున్న కృష్ణవేణి

తార్నాక, మార్చి 24 ప్రభాతవార్త: లాలాపేట్ సాయినగర్ బస్తీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్టాలిన్ కృష్ణవేణి పేర్కొన్నారు. సాయినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షురాలిగా సికింద్రాబాద్ బీఆర్ఎస్ మహిళా మహిళా ఇంచార్జి స్టాలిన్ కృష్ణవేణి ఎన్నికయ్యారు. ఆదివారం బస్తీవాసులు స్టానిల్‌ను మరో సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్తీ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ బస్తీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. తనను అధ్యక్షురాలిని చేసిన బస్తీవాసులకు కృతజ్ఞుతలన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు రాజమల్లయ్య, లక్ష్మమ్మ, దేవయ్య, పర్శరామ్, రమేష్, యాదగిరి, గౌన్న చందు, శాఖ శ్రీను, అనీల్ తధితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి


సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న మెగా స్కూల్ చిన్నారులు

యూసుఫ్‌గూడ, మార్చి 24, ప్రభాతవార్త : చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు తమవంతు కృషిచేయాలని కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్‌లో మెగా స్కూల్ పన్నెండవ వార్షికోత్సవ వేడుకలు కాలనీలోని ఉమెన్ అండ్ చిల్డ్రన్స్ పార్కులో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన చిన్నారులకు జ్ఞాపికలను, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎమ్. రఘువీర్‌నాథ్ రావు, ప్రిన్సిపల్ ఎమ్.సుచిత్ర పటేల్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, గాయత్రినగర్ అధ్యక్షులు సంజీవరెడ్డి, జ్ఞానేశ్వర్, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## పట్నం దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కొప్పిశెట్టి దినేష్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 24, ప్రభాతవార్త : మల్కాజగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి సీటును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పట్నం సునీత మహేందర్ రెడ్డికి కేటాయించడంతో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, ఘంటా శ్రీనివాస్‌గౌడ్‌లు ఆదివారం వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు గురించి అడిగి తెలుసుకు న్నారు. రాబోయే పార్లమెంట్ ఎలక్షన్‌లలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అందరం కృషి చేస్తామని తెలిపారు.

## నిజాయితీ, చిత్తశుద్ధి, సమైక్య భావాలను పెంపొందించుకోవాలి

**యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వ చైర్మన్ ప్రొఫెసర్ డిపి.అగర్వాల్**


కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వ చైర్మన్ ప్రొఫెసర్ డిపి.అగర్వాల్, డాక్టర్ కృష్ణప్రదీప్ తదితరులు

చిక్కడపల్లి, మార్చి 24 ప్రభాతవార్త: విద్యార్థులంతా నిజాయితీ, చిత్తశుద్ధి, సమైక్య భావాలను పెంపొందించుకోవాలని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వ చైర్మన్ ప్రొఫెసర్ డిపి.అగర్వాల్ అభిప్రాయపడ్డారు. యూపీఎస్‌సి పరీక్షలకు సిద్ధమవుతూ, శిక్షణ పొందుతున్న విద్యార్థులంతా ఒత్తిడి లేకుండా నేరుకోవడాన్ని ఆస్వాదించాలన్నారు. ఆదివారం అశోక్‌నగర్‌లో ట్వెంటిఫస్ట్ సెంచరీ ఐఎఎస్ అకాడమి డైరెక్టర్లు కృష్ణప్రదీప్, డాక్టర్ భవానీశంకర్ ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులతో అవగాహన, మార్గనిర్దేశన సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డీపి.అగర్వాల్ మాట్లాడుతూ యూనివర్సిటీ పరీక్షలకు, పోటీ పరీక్షలకు కొత్త తేడా ఉంటుందని, సాధారణంగా వర్సిటీ పరీక్షలలో అయితే కేవలం సబ్జెక్ట్‌లో పరిజ్ఞానాన్ని మాత్రమే చూశారని, అదే పోటీ పరీక్షలలో అయితే మన వ్యక్తిత్వం మొత్తాన్ని అంచనా వేస్తారని అన్నారు. ఈ పరీక్షలకు సిద్ధపడేవారు ఏ పరిక్ష అయినా, తమ వ్యక్తిత్వాన్ని రూపొందించుకోవాలని అన్నారు. శిక్షణ పొందుతున్న వారు మొదట శిక్షణలో చెప్పే అంశాలను అవగతం చేసుకుని, ఆస్వాధిస్తూ నేర్చుకోవాలి తప్ప మూసపద్ధతిలో కష్టపడడం వల్ల అంత మంచి ఫలితాలు రావన్నారు. యూపీఎస్సీ, ప్రిలీమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ మూడు దశలను దాటాలంటే ఏం చేయాలి, ఏం చేయకూడదు అనే విషయాలను కూలంకుశంగాచెప్పడం చాలా ముఖ్యమని, ఆ విషయంలో ఈ అకాడమి విజయవంతంగా ముందుకెళ్తోందని అన్నారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో అనేక సంస్కరణలకు ఆధ్యుడు ప్రొఫెసర్ డిపి. అగర్వాల్ అని ట్వెంటిఫస్ట్ సెంచరీ ఐఎఎస్ అకాడమి డైరెక్టర్లు కృష్ణప్రదీప్, డాక్టర్ భవానీశంకర్ అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణ కలిగిఉండే కార్యకర్తలు


గాయత్రినగర్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ మొయినుద్దీన్

యూసుఫ్‌గూడ, మార్చి 24, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎంతో క్రమ శిక్షణతో కలిగిఉండే కార్యకర్తలు అనీ పార్టీ పేరును తప్పుదోవ పట్టించే విధంగా కొందరు పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని అలాంటి వారిని నమ్మవద్దని బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూము వేణు అన్నారు. ఆదివారం అల్లాపూర్ డివిజర్ పరిధిలోని గాయత్రినగర్‌లలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొందరు ఇతర పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని అక్రమ వసూళ్ళకు పాల్పుతున్నారని ఈవిషయం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ దృష్టికి వచ్చిందని తెలిపారు. పార్టీ పేరు చెప్పుకుని అక్రమ వసూళ్ళకు పాల్పడే వారికి ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఇప్పటికే కొందరు అనుమతులు లేని భవన నిర్మాణాల వద్ద అక్రమంగా నీటి దందా చేసే వారి వద్ద నుంచి, లక్షల కొద్దీ అక్రమ వసూళ్ళకు పాల్పడ్డట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహ, విఠల్‌రెడ్డి, కనకయ్య ముదిరాజ్, ఆదిరెడ్డి, సుంకన్న, వేణు, పన్నాల రాజశేఖర్‌రెడ్డి, ఎన్ శ్రీనివాస్‌రెడ్డి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## నీరు సకల ప్రాణులకు జీవనాధారం

**దూద్‌బౌలి వాటర్ వర్క్స్ డిజిఎం అబ్దుల్ హకీం**


సమావేశంలో పాల్గొన్న దూద్‌బౌలి వాటర్ వర్క్స్ డిజిఎం అబ్దుల్ హకీం

చార్మినార్, మార్చి 24 ప్రభాతవార్త : సకల ప్రాణులకు నీరు జీవనాధారమని దూద్‌బౌలి వాటర్ వర్క్స్ డిజిఎం అబ్దుల్ హకీం అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా దూద్‌బౌలి జలమండలి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాలొనగన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు ప్రా ణి కోటికి ఎంతో అవసరమని, ప్రజలు తమ ఇండ్ల ఆవరణలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రజలు నీటిని వృధా చేయకుండ పొదుపుగా వాడాలని ఆయన కోరారు. మంచి నీరు ఆవశ్యకత గురించి డిజిఎం అబ్దుల్ హకీం తెలియజేశారు. అనంతరం పాతబస్తీలోని పలు ప్రాంతాలలో ప్ల కార్డులు, బ్యానర్లు, కరపత్రాలు ప్రజలకు పంచుతూ నీటి యొక్క ఆవశ్యకత గురించి నినాదాలు చేశారు. నిజామియా మసీదు వద్ద అక్కడ ఇంకుడు గుంతను పునరుద్దరించి ఇంకుడు గుంతలు గురించి డిజిఎం అబ్దుల్ హకీం వివరించారు. ఈ కార్యక్రమంలో మొగల్‌పుర జలమండలి డిజిఎం కిశోర్, మమత ఎడ్యుకేషనల్ సోసైటీ సిఇఓ కె.సుభాష్ చంద్ర, జలమండలి మేనేజర్లు బాను ప్రకాష్ రెడ్డి, శిశధర్‌రెడ్డి, ఇబ్రహింతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి విజయం కోసం కృషి చేయాలి


సమావేశంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 24 ప్రభాత వార్త : రాజేంద్ర నగర్ అసెంబ్లీ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఆదివారం టిఎల్ఎం గార్డెన్స్‌లో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికే జనార్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాజేంద్రనగర్ అసెంబ్లీ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ ఇంఛార్జి టి.అంజన్ కుమార్ గౌడ్, సహ ఇంఛార్జి దుగ్గల లక్ష్మీ నారాయణ, రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ మల్లేష్ యాదవ్‌లు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఎన్నికల దృష్ట్యా డివిజన్ బూత్ అధ్యక్షులు, బూత్ ఇంఛార్జిలు సమావేశాలను నిర్వహించి పార్లమెంట్ ఎన్నికలకు బూత్ కమిటిలను సిద్దం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికే జనార్దన్, బిజెపి నాయకులు రావుల భాస్కర్, సురేష్ ముది రాజ్, జోగి రవి, జగన్, బుచ్చిరెడ్డి, సంతు గౌడ్, బి.నర్సింహ్మా, మురళీధర్ రెడ్డి, ఉడుత లక్ష్మీ, పాండు యాదవ్, ఎల్‌వి రెడ్డి, వినయ్‌రెడ్డి, సిహెచ్ రమణ మధుసూధన్ రెడ్డి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌కు చెందిన బూత్ కమిటీల అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంఛార్జీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఈటెల

పేట్ బషీరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మల్కాజగిరి పార్లమెంట్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో సాటిలైట్ టౌన్షిప్ ఆపార్ట్‌మెంట్‌లో, సాటిలైట్ టౌన్షిప్, లక్ష్మీ గంగా ఎన్‌క్లేవ్, దుర్గ విహార్ ఆపార్ట్‌మెంట్, కాలనీ వాసులతో బిజెపి మల్కాజగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్.మల్లారెడ్డి, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్‌సింహారెడ్డి, సాటిలైట్ టౌన్షిప్ అధ్యక్షులు శ్రీకాంత్, లక్ష్మీగంగా ఎన్‌క్లేవ్ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోనే నాయకులకు కార్యకర్తలకు సముచిత గౌరవం

**బండి రమేష్**

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 24, ప్రభాతవార్త : కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు, నాయకునికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం, గౌరవం ఉంటాయని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఆదివారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బండిరమేష్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఇతర పార్టీల నుండి వచ్చిన కార్యకర్తలకు సైతం కలుపుకుని పార్టీ పటిష్టానికి కృషి చేస్తామని అన్నారు. కెపిహెచ్‌బి కాలనీ 114 డివిజన్‌కు చెందిన మహిళా నాయకురాలు నాగమణి ఆధ్వర్యంలో కెపిహెచ్‌బి డివిజన్‌కు చెందని గంగా శివకుమారి ప్రధాన కార్యదర్శి పుష్పారాణి, సంధ్య వారి అనుచరులు 30మంది మహిళలు కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ సమక్షంలో బిజెపి, బిఆర్ఎస్‌కు చెందిన సుమారు వందమంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ బండి రమేష్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రపంచ దేశాల్లో ఏ పార్టీకి లేని విధంగా 136 సంవత్సరాల ఘన చరిత్ర ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం ప్రతి కార్యకర్త అదృష్టంగా భావించాలన్నారు. కాంగ్రెస్ అంటేనే కార్యకర్తల కలయిక అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కేసులతో ఎన్ని ఇబ్బందులు పెట్టిన మొక్కవోని దీక్షతో పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, ప్రతాప్‌రెడ్డి, దినేష్‌కుమార్, పుష్పారెడ్డి, పెంటయ్య, రాజేందర్, శివచౌదరి, అరుణ్, మధురిరాము తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత సగర మహాసభ నూతన కార్యవర్గ ఎన్నికలు ఏప్రిల్ 28న

చిక్కడపల్లి, మార్చి 24 ప్రభాతవార్త: అఖిలభారత సగర మహాసభ నూతన కార్యవర్గ ఎన్నికలు ఏప్రిల్ 28న జరుగుతాయని నూతనంగా ఏర్పాటై అడహాక్ కమిటీ సమావేశం నిర్ణయించింది. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన సమావేశంలో కమిటీ చైర్మన్ గణపతి ప్రకాశ్‌రావు సగర, వైస్‌చైర్మన్ శ్రీరాల శ్రీరాములు సాగర్ సగర, సభ్యులు ముత్యాల హరికిషన్ సగర, శాగబండ ప్రకాశ్ సగర, కమటం వేణుగోపాల్ సగర, మామిడి విద్యాసాగర్ సగర, రాచకొండ గణేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు. సంఘం ఎన్నికలు ఏప్రిల్ 28న హైదరాబాద్ నగరంలోని బడీచౌడీ వద్దఉన్న సగర విద్యానిధి ఆవరణలో జరుగుతాయని, అడహాక్ కమిటీ తీసుకున్న నిర్ణయాలను ప్రతి ఒక్క సభ్యుడు కట్టుబడి ఉండాలని, సగర సంఘానికి వ్యతిరేకంగా వ్యవహరించే వారి పట్ల, నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని సమావేశం హెచ్చరించింది.

## మణికొండలో చలివేంద్రం ప్రారంభం



మణికొండ మున్సిపాలిటీలోని లాలమ్మ గార్డెన్ వద్ద చలివేంద్రంను ప్రారంభిస్తున్న వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి

నార్సింగి, మార్చి 24 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని లాలమ్మ గార్డెన్ వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి చలివేంద్రంను ప్రారంభించారు. అటుగా వచ్చిన పాదచారులు, ప్రయాణీకులకు చల్లటి నీటిని అందించారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు మల్లయ్య ఈ చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజు రోజుకు ఉదృతమవుతుందన్నారు. ఈ ఏడాది కాస్త ముందుగానే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడని, ప్రజలు తమ పనులను ఉదయం 8.నుంచి 11.గంటల లోపు సాయంత్రం 4.గంటల తరువాత పనులు పెట్టుకొని ఇళ్ల నుంచి బయటకు రావాలని సూచించారు. పెరుగుతున్న ఉష్ణోగ్రత వలన అనారోగ్యాల పాలయ్యే ప్రమాదముందని, ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. నీటిని ఎక్కువగా తీసుకోవాలని, కర్బూజ, తర్బూజ వంటి నీటి సాంద్రత ఎక్కువగా ఉండే పళ్లను తీసుకోవడం మంచిదన్నారు. తప్పని సరి పరిస్థితుల్లో ఇంటి నుంచి బయటకు వచ్చే ప్రజలు, ప్రయాణీకులు, విద్యార్థులు, కూలీలకు ఎండ వేడిమి నుంచి తట్టుకునేందుకు గాను దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆ ఎండలో చల్లటి తాగునీరు అమృతంలా అనిపిస్తుందన్నారు. మరింతమంది దాతలు ముందుకు వచ్చి ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి సాటి వారికి సహాయ పడాలని నరేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బీరప్ప, నాయకులు రాజేష్, వేణుమాధవ్, పుర ప్రముఖులు పాల్గొన్నారు.



7వ వార్డు న్యూ గాంధీ నగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కాంగ్రెస్ నేత శ్రీగణేష్

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : శ్రీగణేష్

కంటోన్మెంట్, మార్చి 24 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని సీనియర్ కాంగ్రెస్ నేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు. ఆదివారం 7వ వార్డు న్యూ గాంధీ నగర్‌లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో 3 నెలల్లో 6 గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను బారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## కంటోన్మెంట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మారుతీ గౌడ్

కంటోన్మెంట్, మార్చి 24 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోయిన్‌పల్లి ప్రాంతానికి చెందిన కె. మారుతీ గౌడ్‌ను నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమించినట్లు యూత్ కాంగ్రెస్ గ్రేటర్ అధ్యక్షుడు మోత రోహిత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎన్.ఎస్.యు.ఐ.లో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీని, యూత్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశామన్నారు. తమ సేవలను గుర్తించి గ్రేటర్ అధ్యక్షుడు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

### బిఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు అభినందనల వెల్లువ

చిక్కడపల్లి, మార్చి 24 ప్రభాతవార్త: బిఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను ముషీరాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహ నేతృత్వంలో ఆదివారం కలిసి ఘనంగా సత్కరించారు. నియోజకవర్గం నుంచి ఎక్కువ మెజారిటీ తీసుకువచ్చే విధంగా తామంతా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ హోంమంత్రి మహమూద్ ఆలీ, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, మాగంటి గోపినాథ్, ముషీరాబాద్ బిఆర్ఎస్ మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులున్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం పండుగ



బోరబండలో సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ చర్చిలో మట్టల ఆదివారం పండుగలో ర్యాలీలో పాల్గొన్న భక్తులు

యూసుఫ్‌గూడ, మార్చి 24, ప్రభాతవార్త : బోరబండ డివిజన్ పరిధిలోని సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ చర్చిలో మట్టల ఆదివారం పండుగను ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ సోదరులు చర్చి వద్ద నుంచి ఎన్ఆర్ఆర్‌పురం సైట్ 2 స్వరాజ్‌నగర్ వీధుల వెంట ప్రార్ధనలు చేస్తూ యేసయ్య నామాన్ని ఘనపరుస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో విచారణ గురువు రెవరెండ్ ఫాధర్ శాంతమూర్తి, విక్టర్, రాబిన్, జెకబ్, యూజిన్, క్లైమెంట్, ఎడ్వర్డ్, లారెన్స్, విజయ్, అలెక్స్, జాన్, జాన్ అల్‌ఫోన్స్, యన్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

### బిజెపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన బండి సంజయ్, వడ్డేపల్లి రాజేశ్వరరావు



కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 24, ప్రభాతవార్త: కరీంనగర్ టౌన్ బిజెపి కార్యకర్త తణుకు సాయి తల్లి అనారోగ్యంతో కూకట్‌పల్లిలోని ఓమిని ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కరీంనగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు పేషెంట్‌కు అందుతున్న చికిత్స గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందజేయాలని వైద్యులకు సూచించారు. కుటుంబ సభ్యులను అధైర్యపడొద్దని, బిజెపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.



వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన ఆంజనేయులుకు శుభాకాంక్షలు తెలుపుతున్న వేముల నర్సింగ్‌రావ్, నల్ల శ్రీనివాస్‌రెడ్డి, కూన సుమన్‌గౌడ్, సంతోష్

## లోక్‌సభ ఎన్నికల్లో దళిత బహుజన పార్టీకి మాల మహానాడు మద్దతు



వడ్లమూరిని కలిసి మద్దతు ప్రకటించిన నాయకులు

సైఫాబాద్, మార్చి 24 ప్రభాతవార్త: రాష్ట్రంలోని లోక్‌సభ ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ తరపున పోటి చేస్తున్న అభ్యర్థులకు మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటి సంపూర్ణంగా మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం పార్టీ జాతీయ కార్యాలయంలో మాల మహానాడు కార్యనిర్వాహక అధ్యక్షుడు నక్కా దేవేందర్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్‌ను కలిసి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవందర్ మాట్లాడుతూ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు వి.ఎల్.రాజు ఆదేశాల ప్రకారం దళిత బహుజన పార్టీకి ఈ లోక్‌సభ ఎన్నికల్లో మద్దతు ఇస్తున్నామని, పార్టీ అభ్యర్థుల విజయం కోసం తీవ్రంగా కృషి చేస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, దళితుల ఐక్యత కోసం, రాజ్యాంగ రక్షణ అమలు కోసం, మనువాద దోపిడీ మాఫియా పాలకులపైన పోరాటం చేస్తూ దళితులకు రాజ్యాధికార సాధన కోసం ఏనలేని కృషి చేస్తూ అంబేద్కర్ పొలిటికల్ పవర్ సాధన కోసం రాజకీయ పోరాటం చేస్తున్న దళిత బహుజన పార్టీ అభ్యర్థులకు మాల మహానాడు మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఎల్.రాజు, వడ్లమూరి కృష్ణస్వరూప్, జె.ఎన్.రావు, దేవేందర్ పాల్గొన్నారు.

## తెలంగాణ చరిత్రకు చేర్పు తెలంగాణ దార్శనికుల పుస్తకం

రవీంద్రభారతి, మార్చి 24 ప్రభాతవార్త : హైదరాబాద్ సంస్థానం, విమోచనం చెందిన చరిత్రకు చేర్పుగా హైదరాబాద్ సంస్థానం విమోచనానికి, ప్రాంతీయ బోధనకు పునాదులు వేసిన తెలంగాణ దార్శనికులు పుస్తకం నిలుస్తుందని, ఇది తెలంగాణ చరిత్ర చేర్పు అని ప్రముఖ సాహితీవేత్త డా. ఏనుగు నరసింహారావు అన్నారు. తెలుగుభాషా చైతన్య సమితి, గోల్కొండ సాహితీ కళాసమితి, తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలుగుభాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో డా. హారతి ద్వారకానాథ్ రచించిన తెలంగాణ దార్శనికులు పుస్తక పరిచయం, రచయిత సన్మాన సభ ఘనంగా జరిగింది. గోల్కొండ సాహితీ కళాసమితి డా. అర్థ చంద్రప్రకాష్‌రెడ్డి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త డా. ఏనుగు నరసింహారెడ్డి విశిష్ట అతిథులు గంటా మనోహర్‌రెడ్డి, వేమూరి అనంత రామకృష్ణశర్మ, పి.బడేసాబ్, రామకృష్ణ చంద్రమౌళి, డా. చింది బద్రీనాథ్, నక్క శ్రీనివాస్‌యాదవ్ తదితరులతో కలిసి ముందుగా తెలంగాణ దార్శనికులు పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## కార్వాన్‌లో హోలీ వేడుకలు



హోలీ వేడుకల్లో పాల్గొన్న దేవర వంశీ

మెహిదీపట్నం, మార్చి 24, ప్రభాతవార్త : హిందూ జన జాగరణ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం కార్వాన్, న్యూ సత్యనారాయణ నగర్, జాఫర్‌గూడ ప్రాంతాలలోని స్థానికులు హోలీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు పాల్గొని రంగులు చల్లుకొని సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో గుడిమల్కాపూర్ డివిజన్ బిజెపి యువ నాయకులు దేవర వంశీ పాల్గొని రంగులు చల్లారు. సంస్కృతి సాంప్రదానికి ప్రతీకైన ఈ హోలీ పండుగ చెడుపై విజయం సాధించిన సందర్భంగా సుఖం, దుఖం, సంతోషం, విచారం అన్ని కలసిన రంగులే ఈ హోలీ వేడుక అన్నారు. రాగద్వేషాలకు అతీతంగా అందరిని ఒక్క చోటుకు చేర్చి మన అందరి జీవితాలను రంగులమయం చేయాలని హిందూ జన జాగరణ వేదిక ఆకాంక్షిస్తుందని తెలిపారు. వేడుకల్లో స్వామి, కరుణాకర్, రామ్ స్థానిక బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు భాషోద్ధాకరకుడు సీపీ బ్రౌన్

### సంస్మరణసభలో పాల్గొన్న రాష్ట్ర పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త



ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర పోలీసుహౌజింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త

చిక్కడపల్లి, మార్చి 24 ప్రభాతవార్త: తెలుగు భాష వ్యాకరణానికి మార్గం చూపి సీపీ.బ్రౌన్ తెలుగు భాషోద్ధాకరకుడు అని తెలంగాణ రాష్ట్ర పోలీసుహౌజింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త అన్నారు. శతాబ్దిపూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమం ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో సీపీ.బ్రౌన్ సంస్మరణ సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కొల్లేటి దామోదర్‌గుప్త మాట్లాడుతూ ఆంగ్ల జాతీయుడు అయిన సీపీ.బ్రౌన్ తెలుగు భాషా పండితులను తెలుగు నిఘంటువు రూపకల్పన సమైక్యపరిచి బ్రౌన్ నిఘంటువును వెలుగులోకి తెచ్చారన్నారు. వేమన పద్యాలు ఆర్ధరహిత తాత్పర్యంతో తెలుగుజాతికి అందించిన మహనీయుడు బ్రౌన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాహితికిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, కళాభిమాని గుదిబండి వెంకటరెడ్డి, గాయకుడు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



నగరంలో జరిగిన ఓ ఫ్యాషన్ షోల్ పాల్గొన్న సినీనటి స్పందన పల్లి, డిజైనర్ గాయత్రి రెడ్డి మోడల్స్

## పాతబస్తీలో కాముని దహనం



హోలీ కామదహనం కార్యక్రమంలో పాల్గొన్న ఛత్రినాక మిత్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతికుమార్,ప్రతినిధులు

చార్మినార్,మార్చి 24 ప్రభాతవార్త : పాతబస్తీలోని ఛత్రినాక,లాల్‌దర్వాజ,గౌలిపుర,ఘాన్సీ బజార్,పురానాపుల్, దూద్‌బౌలి, కోకరివాడి, షక్కర్‌కోటతో పాటు పలు ప్రాంతాలలో ఆదివారం హోలీ సందర్భంగా కామదహన కార్యక్రమాలను నిర్వహించారు. హోలీ పండుగ సందర్భంగా ఛత్రినాక మిత్ర యువ జన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కామద హనం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఛత్రినాక మిత్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్, ప్రతినిధులు బి.కోటేష్, ఎస్.వేణు గోపాల్, బి.నితిన్ చారి,బి. వెంకటేష్, సుందర్ అయ్యంగర్, కె.అనిరుధ్, సుషిరిత్ పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నుంచే చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్‌జెండా ఎగరేస్తాం

### యంపి అభ్యర్థి రంజిత్‌రెడ్డి



నల్లగండ్లలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్.రంజిత్‌రెడ్డి, కార్పొరేటర్లు జగదీశ్వర్‌గౌడ్, పూజితా జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లి,మార్చి 24ప్రభాతవార్త: చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ జెండాను శేరిలింగంపల్లి నియోజక వర్గం నుంచే ఎగరేస్తామని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్‌రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని నల్లగండ్లలో నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్, కార్పొరేటర్ పూజితగౌడ్ ఆధ్వర్యంలో నల్లగండ్లలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి, రంగారెడ్డిజిల్లా డీసీసీ అధ్యక్షులు,అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలో ఆయా పార్టీలకు చెందిన బీఆర్ఎస్,బీజేపి నాయకులు, కార్యకర్తలు దాదాపు ఐదువందల మందికి పైగా కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీ నియోజక వర్గం ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు హనీఫ్,హమీద్,కూకట్‌పల్లి డివిజన్, పాపిరెడ్డికాలనీకి చెందిన నేత గుజ్జుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హారీశ్,ఎండి యాకూబ్,నాగేశ్, యం.శ్రీనివాస్,కే.ప్రశాంత్,సిహెచ్ రణదీర్, గౌతమ్, అరుణకుమార్, వంశీదర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి,మహిళా నేతలు శ్రావణి,పార్వతి,కవితలు కాంగ్రెస్‌పార్టీలో చేశారు.వీరికి యంపి అభ్యర్థి రంజిత్‌రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్‌లు కాంగ్రెస్‌పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యంపి అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలన చేస్తుందని, తమకు అవకాశం ఇస్తే పార్లమెంట్‌లో ప్రజాగొంతుకై పనిచేస్తామన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ. ప్రజాశీస్సులతో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి తిరుగులేని మెజార్టితో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేవారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించిన శేరిలింగంపల్లి నియోజక వర్గంలో అధిక మెజార్టీని అందించి ఎంపి సీటును కానుకగా అందిస్తామన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



పేట్ బషీరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త: గుర్తు తెలియని వ్యక్తి కొంపల్లి బ్రిడ్జీ దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 65 సంవత్సరాలు ఉన్న ఒక గుర్తు తెలియని వ్యక్తి కొంపల్లి బ్రిడ్జీ దాటుతుండగా మేడ్చల్ నుండి సుచిత్ర వైపు వస్తున్న ద్విచక్ర వాహనం ఢీ కొనగా ఆ వ్యక్తికి తీవ్ర గాయలు కావడంతో 108 అంబులెన్స్ ద్వారా గాంధీ హాస్పిటల్‌కు తరలిచండం జరిగింది. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు డాక్టర్ తెలియజేశారని తెలిపారు. ఆ వ్యక్తి చామన ఛాయ కలిగి, నీలిరంగు చొక్కా, లైట్ బ్లూ కలర్ లుంగి ధరించినట్లు తెలిపారు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అప్పుల బాధతో డ్రైవర్ ఆత్మహత్య



మృతి చెందిన రవి కుమార్

పేట్ బషీరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త: అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాఘవేంద్ర కాలనీలో మంజల నాగ రవికుమార్ తన భార్యతో కలిసి నివాసం ఉంటున్నాడు. జీవనోపాధి కోసం కారు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. కొద్దిరోజులుగా డ్రైవర్ జాబ్ మానేసి ఇంట్లోనే ఖాళీగా ఉంటున్నాడు. శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మరణించాడు. అతను కొంతకాలంగా అప్పుల బాధలతో తన కుటుంబ సభ్యుల వరుస మరణాలతో మనస్థాపం చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

చిక్కడపల్లి, మార్చి 24 ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. ఆదివారం స్థానిక ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో పోలీసులతో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. సెంట్రల్ జోన్ డీసీపీ ఆదేశాల మేరకు ఈ వాహనాల తనిఖీ చేపట్టారు. బాగ్‌లింగంపల్లి, సుందరయ్య పార్కు తదితర ప్రాంతాలలో తనిఖీలు చేపట్టారు. ద్విచక్రవాహనాలు, కార్లను ఆపి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే వాహనాలను అనుమతించారు. కాగా పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యేవరకు తాము చేపట్టే వాహనాల తనిఖీలకు వాహనదారులు ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా తమకు సంపూర్ణ సహకారాన్ని అందించాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళా మృతి



తార్నాక, మార్చి 24 ప్రభాతవార్త : రోడ్డు దాటుతుండగా ప్రమాద వశాత్తు కింద పడిన ఓ గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్ పెక్టర్ పల్లె పద్మ కథనం ప్రకారం. తార్నాక చౌరస్తాలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద ఓ గుర్తు తెలియని మహిళ (50) కింద పడివుందని గమనించిన పెట్రోలింగ్ పోలీ సులు వెంటనే ఆమెను గాంధీకి తరలించారు. ఇదిలా ఉండగా ఆమె అంతకు ముందు పెట్రోల్ బంక్ సమీపం లో రోడ్డు తాటుతున్న క్రమంలో ఆర్టీసీ బస్సు వేగంగా వస్తున్నది చూసి వెనక్కి తగ్గింది. దీంతో ఆమె అదుపు తప్పి కిందపడి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. దీంతో పోలీ సులు ఆమెను హుటాహుటిన గాంధీకి తరలించారు. ఆమె చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు వెల్లడించారు.

## కనిపిస్తే కరుస్తున్నాయి

మొదటి పేజీ తరువాయి..

ఎస్ఎంఎస్ పంపుతున్నారు. వాస్తవంగా మాత్రం ఒక్క కుక్కను పట్టుకున్న సంఘటన గానీ, నియంత్రణ చేసిన సంఘటనలు గానీ కనిపిం చడం లేదు. అయితే ఈ వీధి కుక్కల ను పట్టుకోవడం, వారికి ఆపరేషన్లు, మందులు, వారం రోజుల పాటు ఆహారం, ఇలా అన్నింటికి కలిపి భారీగానే నిధులను జిహెచ్ఎంసి వెచ్చిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో కలిపి 75వేలకు పైగా కుక్కకాట్లు నమోదు అవుతున్నాయి.

## లోక్‌సభ ఎన్నికల్లో ఏకం సనాతన్ భారత్ దళ్ పోటి



ఎన్నికల మ్యానిఫెస్టోను ఆవిష్కరిస్తున్న రాజీవ్ షా, ఎన్.కే.చతుర్వేది

సైఫాబాద్, మార్చి 24 ప్రభాతవార్త: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఏకం సనాతన్ భారత్ దళ్ తెలంగాణలోని 17 స్థానాల్లో పోటి చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజీవ షా, ఎన్.కే.చతుర్వేది తెలిపారు. ఈ మేరకు ఆది వారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు దళ్ రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టోను ఆవిష్కరించి, మాట్లాడారు. తమ పార్టీ సనాతన హిందూ స్నేహపూర్వక అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్రంలో స్వాగతం పలుకుతుందన్నారు. రాష్ట్రంలో సనాతన స్నేహపూర్వక అభ్యర్థులు రాకతో తమ పార్టీ మరింతగా బలప డిందన్నారు. తమ పార్టీకి ఎన్నికల కమిషన్ పిల్లని గ్రోవి గుర్తును కేటాయించిందని, తమ పార్టీ అభ్యర్థులకే ఓట్లు వేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వినయ్‌శర్మ, భగత్‌సింగ్, బాలకృష్ణభట్, శాంతకుమారి పాల్గొన్నారు.

### అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : చొల్లేటి రమేశ్



5 వార్డు వాసవి కాలనీలో అన్నదానం చేస్తున్న చొల్లేటి రమేశ్

కంటోన్మెంట్, మార్చి 24 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు మెంబర్ చొల్లేటి రమేశ్ తెలిపారు. గురు పౌర్ణమిని పురస్కరించుకొని ఆదివారం ఓల్డ్ వాసవి నగర్ కమ్యూనిటీ హాల్‌లో చొల్లేటి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసవి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కొడితాల లక్ష్మణ్‌రావ్, డాక్టర్ ఉప్పల వేణుగోపాల్, వర స్పల్లి శ్రీనివాస్ మాజీ రంజీ క్రికెట్ ప్లేయర్ స్వరూప్ సతీమణి ఆశా గుప్తలకు శాలువకప్పి ఘనంగా సత్కరించారు.

## శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులుగా నల్ల సంజీవరెడ్డి నియామకం



శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులుగా నియామకపత్రాన్ని అందుకుంటున్న నల్ల సంజీవరెడ్డి

హైదరాబాద్ ప్రతినిధి, మార్చి 24 ప్రభావతార్త: శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులుగా నల్ల సంజీవరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రంగారెడ్డిజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుచల్లా నర్సింహారెడ్డి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియమాకపు ఉత్తర్వులను చేవెళ్ల ఎంపి అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి సమక్షంలో శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా నల్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తనపైనమ్మక ముంచి కాంగ్రెస్ పార్టీ కమిటీ గౌరవ అధ్యక్షులుగా నియమించిన పీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,డీసీసీ నర్సింహారెడ్డికి, శేరిలింగంపల్లి ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ గౌరవ అధ్యక్షులుగా టి. కృష్ణ నియామకం



శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ గౌరవ అధ్యక్షులుగా నియామకపత్రాన్ని అందుకుంటున్న టి.కృష్ణ

హైదరాబాద్ ప్రతినిధి, మార్చి 24 ప్రభావతార్త: శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ గౌరవ అధ్యక్షులుగా టి. కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు రంగారెడ్డిజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియమాకపు ఉత్తర్వులను చేవెళ్ల ఎంపి అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి సమక్షంలో శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా అందిం చారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. తనపైనమ్మక ముంచి కాంగ్రెస్ పార్టీ కమిటీ గౌరవ అధ్యక్షులుగా నియమించిన పీసీసీ అధ్యక్షులు, సిఎం రేవంత్ రెడ్డికి, డీసీసీ నర్సింహారెడ్డికి, శేరిలింగంపల్లి ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### హోలీ పండుగ తెలుగు రాష్ట్రాల ప్రజల్లో కొత్త వెలుగులు తేవాలి

చిక్కడపల్లి, మార్చి 24 ప్రభాతవార్త: హోలీ పండుగ దేశ ప్రజలకు, ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని తెలంగాణ యూత్ జర్నలిస్ట్‌ఫెడరేషన్ అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయులు తనుగుల జితేందర్ రావు అన్నారు. హోలీ పండుగ సందర్భంగా ఆది వారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నో రకాల రంగులతో చిన్నా, పెద్దా ఆడా, మగ తేడా లేకుండా ప్రజలు ఎంతో ఆనందంగా జరుపుకునే హోలీ పండుగ వారి జీవితాల్లో ఆనందాన్ని ఇవ్వాలన్నారు.


**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: MEDCHAL MALKAJGIRI DISTRICT: AT: KUSHAIGUDA**
**O.S No. 239 OF 2024**

**Between:**
P.V. Krishnan, S/o. Late Sri P.V. Achutha Variyar, aged about 63 Years, OccRetd employ, R/o. H.No.24-4-1A, Vimala Devi Nagar, Malkajgiri, Medchal-Malkajgiri District.
2. P.V. Radha, D/o. Late Sri P.V. Achutha Variyar, aged about 62 years, Occ: Retd employ, R/o.H.No.24-3-1/1, Vimala Devi Nagar, Malkajgiri, Medchal-Malkajgiri District.
3. P.V. Sathy, D/o. Late Sri P.V. Achutha Variyar, aged about 60 years, Occ: pvt employ, R/o.H.No.4B/402, Vishnu Nagar, Thane, Maharashtra.
4. P.V. Yeshoda, D/o. Late Sri P.V. Achutha Variyar, aged about 55 years, Occ: employ, H.No. A-78, Lajpat Nagar, Ghaziabad, Uttar Pradesh.
... Plaintiffs
AND
The Tahsildar, Malkajgiri Mandal, All Concerned.
... Defendants.

You may take notice that the above O.S No. 239 of 2024 filed for declaration, that the Plaintiffs are the legal heirs of Late Podiyatu variyar Malathy W/o Sri P.V. Achutha Variyar, and the above case is posted to 10 - 04 - 2024 for appearance. If any person have got objection for the same, they may appear before the Hon'ble Court in person or through an Advocate on 10 - 04 - 2024 at 10.30 am to submit your version regarding the case, if you fail to attend on the said date, the Hon'ble Court may be decide the case on merits.

(By the Order of the Court)
Sd/-Kalpana,
Advocate.
Plot no 77,Vishnupuri colony,
Malkajgiri, 500047,
9908441704



**PUBLIC NOTICE**

General Public are hereby informed that my client **BYREDDY VENKATESHWARA REDDY** S/o Late Byreddy Subba Reddy, Age : 59 years Occ : Retired Pvt.Emplyee R/o H.No.16-11-16/241, Sripuram Colony, Malakpet, Hyderabad, has lost his father Late Byreddy Subba Reddy original property document **Sale Deed Doct.1845 of 1974 dt.29-06-1974** registered at SRO Azampura and his maternal grandmother Smt.Nareddula Sayamma`s **Gift Deed Document No. 5083 of 1982 dt.07-07-1982** registered at **Joint Sub-Registrar –II, R.O.Hyderabad**, in respect of his house bearing H.No.16-11-16/241(ground floor) & H.No.16-11-16/241/A (first floor) along with annex building, Plot no. 241, admeasuring 443 Sq.yards in Survey No.13/1, Sripuram Colony, Malakpet, Hyderabad, Telangana, while my client was travelling by Auto from Sripuram Colony to Metro Station at Malakpet misplaced on 18-3-2024, thereafter my client tried his level best efforts to trace the said document but in vain.

Therefore the General Public hereby informed that if anybody/any person found the above said document **Sale Deed Doct. 1845 of 1974 dt.29-06-1974** registered at SRO Azampura & **Gift Deed Document No. 5083 of 1982 dt.07-07-1982** registered at **Joint Sub-Registrar–II, R.O. Hyderabad,** handover the same to my client or undersigned. I also warn in general that if anybody misuses the said originals, they will be Prosecuted/Punished under the law of land and my client will not be held responsible for any transactions that are done by miscreants and will not be binding on him.

**VIKAS MADHIKAR**
**Advocate**
Address : H.No.1-5-724
Road No.7C, New Maruthinagar,
Kothapet, Uppal Mandal,
Medchal-Malkajgiri District,
Telangana.
Ph.No.9848063512

## టెట్ అర్హత ఫీజు తగ్గించాలి

**నవాబుపేట, మార్చి 24, ప్రభాతవార్త** ఉపాధ్యాయ అర్హత టెట్‌కు దరఖాస్తు ఫీజు పెంపుతో పేద మధ్యతరగతి అభ్యర్థులపై అధిక భారం పడుతుందని సీనియర్ యువనాయకుడు గణపురం శాంతికుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. టెట్ ఒక పేపర్‌కు దరఖాస్తు ఫీజు రూ.200, రెండు పేపర్లకు రూ.300 ఫీజుగా ఉండేదని చెప్పారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం టెట్ పేపర్ 1కు రూ.1000, రెండు పేపర్ల పీజును రూ.2000 పెంచడం సరికాదని అన్నారు. కేవలం 11 జిల్లా కేంద్రాల్లోనే టెట్ పరీక్ష ఉంటుందని ప్రకటించారని దీనివల్ల మిగతా జిల్లాల అభ్యర్థులకు దూరభారంతోపాటు ఆర్థికంగా ఇబ్బందులెదుర్కొంటారని తెలిపారు. మొత్తం 33 జిల్లాల్లోనూ పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏడు లక్షల మంది నిరుద్యోగుల సమస్యను పరిగణలోకి తీసుకుని పెంచిన టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నా ప్రయాణం అంజన్నతోనే..!

### బిఆర్ఎస్ సీనియర్ నేత జింకల శ్రీనివాస్‌యాదవ్

**నందిగామ, మార్చి 24 ప్రభాతవార్త** మాట తప్పని, మడమ తిప్పని మహానేత మా అంజన్న అని అధికారం ఉన్నా లేకున్నా మా అంజన్నతోనే నా ప్రయాణం అని నందిగామ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నేత మాజీ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి జింకల శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేతగా ఎదిగి స్వరాష్ట్ర సాధన కోసం చేసిన ఆయన పోరాట పటిమ చరిత్రలో నిలిచిపోయింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంకోసం ప్రాణాలను తృణ పాయంగా పెట్టిన మాజీ సిఎం కేసిఆర్‌కు అత్యంత సన్నిహితులలో ఒకరైన అంజయ్య యాదవ్ ఎల్లావేళలా షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేశారన్నారు. మంచి మనిషి నిరాడంబరుడు మృదుస్వభావి ఎల్లవేళలా జనహితం కోరే అంజయ్యయాదవ్ ప్రజలకు చేసిన సేవలు మరిచిపోలేదని అన్నారు.

## పండుగ పేరుతో బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న మహిళలు



దౌర్జన్యంగా వసూళ్లకు పాల్పడుతున్న మహిళలు

**కేశంపేట, మార్చి 24 ప్రభాతవార్త** హోలీ పండుగపేరుతో మహిళలు రోడ్లపైకి వచ్చి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. తదితర గ్రామాల ప్రజలు, ప్రయాణికులు తమ పనులనిమిత్తం వేర్వేరు ప్రాంతాలకు వాహనాలపై వెళ్తున్నప్పుడు రోడ్డుపై కట్టెలు వేసి వారి వాహనాలను ఆపడంతోపాటు బండి తాళం చెవి లాక్కొని డబ్బులు ఇస్తేనే మీ తాళం చెవి ఇస్తామంటూ బలవంతం చేస్తున్నారు. అంతేకాకుండా వాహదారులపై గొడవకు దిగుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం అల్వాల్ గ్రామంలో ముళ్లకంచే వేయడంతో ద్విచక్రవాహనదారుడు ఒకరు పాటిగడ్డ కమాన్ దగ్గర ఇద్దరు వ్యక్తులు బైక్‌పై నుంచి పడి గాయాలైనట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న భూపాలచారి

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 24,(ప్రభాతవార్త):** వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బీజెపి పార్టీ కార్యకర్తలు సైనికులా పని చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో బీజెపి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మూడవ సారి ప్రధాన మంత్రి నరేంద్రమోది కావాలంటే వచ్చే ఎన్నికలలో ప్రతి కార్యకర్త ఎంతో కష్టపడాల్సి వస్తుందని అన్నారు. కార్యకర్తల కృషి వల్లనే పార్టీ అధికారంలోకి వస్తుందని పెర్కోన్నారు. శ్రమతో కాకుండ ప్రెమతో పని చేసి తమ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన కోరారు. అనంతరం మండల కమటిని ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా అనిల్‌కుమార్, కిసాన్ మోర్చ అధ్యక్షుడిగా వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా రాములను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు కోనేరు శ్రీనివాస్,యాదయ్య, రాజు, అంజి, భీమయ్య, లింగం, వెంకటేష్, సాయి, రామ్ లక్ష్మన్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు



ప్రత్యేక ప్రార్థనలతో ఊరేగింపుగా ఏసుక్రీస్తు జయము అంటు నినాదాలు చేస్తున్న క్రైస్తవ సోదరసోదరిమణులు

**చేవెళ్ల, మార్చి 24 ప్రభాతవార్త :** సియోను నివాసులారా బహుగా సంతోషించండి, యెరూషలేము నివాసులారా ఉల్లాసముగా ఉండుడి, నీ రాజు నీతి పరుడు, రక్షణ గల వాడుగాను, దినుడై గాడిదను గాడిద పిల్లను ఎక్కి మీ యొద్దకు వచ్చి యున్నాడని దామరగిద్ద నూతన అపోస్తులిక సంఘ ప్రీస్ట్ బోడ సిమోన్ తెలిపారు. మట్టల ఆదివారం పురస్కరించుకుని దామరగిద్ద గ్రామంలో చర్చిలో మట్టల ఆదివారం యొక్క విశిష్టతతో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలో దావీదు కుమారునికి జయము(ఇప్పుడే మమ్మును రక్షించుము) ఏసుక్రీస్తు మహారాజుకు జయము అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సారెడ్డిని విమర్శించే అర్హత ప్రతాప్‌రెడ్డికి లేదు

**కొండపాక, మార్చి 24, ప్రభాతవార్త :** పూటకో పార్టీ మారే ప్రతాప్‌రెడ్డి డిసిసి అధ్యక్షుడు తుంకుంటా నర్సారెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగరావు అన్నారు. ఆదివారం వెలికట్ట క్రాస్ రోడ్డు వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ నర్సారెడ్డికి గ్రామస్థాయినుండి కార్యకర్తల, ప్రజల మనస్సు ఎలాంటిదో తెలుసాన్నారు. నర్సారెడ్డి గ్రామ సర్పంచ్‌గా, ఎంపిపిగా, డిసిసిబి చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా ప్రజలచేత ఎన్నుకొబడ్డరన్నారు. పూజకో పార్టీ మార్చి ప్రజల చేత ప్రత్య క్షంగా ఎప్పుడు ఎన్నికకాని వ్యక్తి ప్రతాఫ్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. ఇలాంటి సంఘటన పునరావృతం అయితే ప్రతాప్‌రెడ్డిని నియోజక వర్గంలో తిరగనియకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. పార్టీ అదిష్టానం మెదక్ ఎంపి టికెట్ ఎవరికి ఇచ్చిన అందరం కష్టపడి మా పార్టీ అభ్యర్థిని గెలిపిస్తామన్నారు.



విజేతలకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపాళ్లు, మాట్లాడుతున్న దివ్య

## ఉత్సాహంగా కురుక్షేత్ర క్రీడలు

### కేపీఆర్ఐటీ డైరక్టర్ కొమ్మూరి దివ్య

**ఘట్‌కేసర్, మార్చి 24, ప్రభాతవార్త:** చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా సమాజంలో గుర్తింపు లభిస్తుందని కేపీఆర్ఐటీ డైరక్టర్ కొమ్మూరి దివ్య అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన కురుక్షేత్ర -2024 జాతీయస్థాయి క్రీడా ఉత్సవాలు ముగిసాయి. కళాశాల డైరక్టర్ దివ్య ముఖ్యఅతిధిగా విచ్చేసి క్రీడాపోటీలను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా కురుక్షేత్రలో పాల్గొని తమ క్రీడాపాటవాలను ప్రదర్శించారు. ఆయా క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, జ్ఞాపికలను ప్రిన్సిపాల్స్ చేతుల మీదుగా అందజేశారు. ముగింపు కార్యక్రమంలో బిడిసీఏ క్యాప్టెన్ మహేశ్‌నాయక్, కేపీఆర్ఐఎం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఈశ్వర్, కేపీఆర్ఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాస్‌రావులు విజేత జట్లకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో కళాశాల క్రీడా సమన్వయకర్త కె.మదన్‌మోహన్, పిజికల్ డైరక్టర్స్ రంజిత్‌గౌడ్, లివిజరాణి పాల్గొన్నారు.

## ఎన్ఎన్ఆర్‌జిఐలో ముగిసిన టెక్, ఫార్మా సంప్రతి



విజేతలకు బహుమతులు అందజేసిన ఎస్‌పిఎస్ ఒబెరాయ్

**ఘట్‌కేసర్, మార్చి 24, ప్రభాతవార్త:** విద్యార్థులు జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించుకోవడానికి నిరంతరం కృషి చేయాలని ఏకం ఐఏఎస్ అకాడమీ అధినేత ఎస్‌పిఎస్ ఒబెరాయ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ సమీపంలోని నల్ల నర్సింహ్మారెడ్డి ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లో గత మూడు రోజులుగా జరిగిన టెక్, ఫార్మా సంప్రతి కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జాతీయస్థాయిలో నిర్వహించిన సంప్రతిలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ఈసందర్భంగా వివిధ ఈవెంట్లలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను అతిధి ఒబెరాయ్ చేతుల మీదుగా అందజేశారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాలలో కూడా విద్యార్థులు రాణిస్తే గుర్తింపు వస్తుందని భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ నల్ల ప్రశాంత్‌రెడ్డి, డైరక్టర్ డాక్టర్ సీవి.క్రిష్టారెడ్డి, కన్వీనర్లు డాక్టర్ జనార్దనరాజు, డాక్టర్ కృష్ణమోహన్ చిన్నల, ఎంబిఏ విభాగం డీన్ డాక్టర్ రవీంద్రరెడ్డి, టీపీఓ కె.శ్రీకాంత్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, పీడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవరయాంజాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం, పాల్గొన్న పూర్వ విద్యార్థి మాజీ ఎంపిపి నాలిక యాదగిరి, తదితరుల దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 24, ప్రభాతవార్త** దేవరయాంజాల్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1986-1987 పదవతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగ జరుపుకున్నారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. పూర్వ విద్యార్థులు సుమారు 36మంది పాల్గొని నాటి విద్యార్థి దశ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 36సంవత్సరాల తరువాత అందరు నాటి పూర్వ విద్యార్థులుగ కలుసుకోవటం సంతోషంగ ఉందని అన్నారు. పూర్వ ఉపాధ్యాయులు తమ భవిషత్‌కు నాంది పలికారని గుర్తు చేసుకున్నారు. ఆ తరువాత పూర్వ విద్యార్థులంత ఒకే వేధికగ ఏర్పడి సంబరాలు జరుపుకుని సంతోషంగ గడిపారు. ఈ కార్యక్రమంలో నాటి పూర్వ విద్యార్థి, శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి నాలిక యాదగిరి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్లీం సోదరులకు రంజాన్ మాసం పవిత్రం



ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము

**కొడంగల్,మార్చి 24ప్రభాతవార్త** ముస్లీం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము అన్నారు.ఆదివారం సాయంత్రం పట్టణంలోని జామెమసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు.పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు కఠోర ఉపవాస దీక్షలతో అల్లాను ప్రార్థించడం అధ్యాత్మీకతను సంతరించుకుంటుందన్నారు.అంతేగాక రంజాన్‌మాసంలో ఉపావాస దీక్షలతో పాటు దానధర్మాలు చేస్తుంటారని అన్నారు. అల్లా దయతో అందరు సంతోషంగా ఉండాలని అల్లాను వేడుకున్నట్లు తెలిపారు.ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అసీఫ్‌ఖాన్,మాజీ ఉపసర్పంచ్ ఎస్.ఎం.గౌసన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకళ్యాణ రామచంద్రస్వామి దేవాలయం నూతన కమిటీ

**రామాయంపేట, మార్చి 24, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయం నూతన కార్యవర్గం ఎన్నికలు ఆది వారం నిర్వహించారు. దేవాలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక సమావేశం లో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులుగా నక్క సిద్దరాములు, పటేరి రవీం దర్, అధ్యక్షులుగా నవాత్ ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా పటేరి రాము, నవాత్ రాజేంద్రప్రసాద్, నవాత్ మహేష్, కార్యదర్శి మదునాల స్వామిగౌడ్, సరిదె వెంకటేశం, నవాత్ ప్రసాద్, సాంగని నాగరాజు, కోశాధికారి నవీన్, పిఆర్ఓ నవాత్ కిరణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు సాంగని బస్వరాజ్, జుంగె సత్యనారాయణ, సాంగని సుధాకర్, జుంగె ఆంజనేయులు, కన్నాపురం యాదగిరిగౌడ్, సరిదె రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వచ్చే నెల 17న శ్రీరామనవమి సందర్భంగా రామాలయం వద్ద ఏర్పాటు చేసే కళ్యాణ మహోత్సవం కార్యక్రమం చర్చించారు.

## బిజెపి ఎంపి అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

**నాగల్‌గిద్ద, మార్చి 24, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బిబి పాటిల్ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాల్సిన అవసరం ఉందని పార్టీ మండల అధ్యక్షులు రాజశేఖర్ సూచిం చారు. ఆదివారం నాగల్‌గిద్దలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, శక్తి కేంద్ర ఇంచార్జిలు, బూత్ కమిటి అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. కార్య క్రమంలో విస్తారక్ అశోక్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శవాజీ, అనిల్, కాశీనాథ్‌రెడ్డ, బసవరాజ్, జీవన్, నాగిశెట్టి పాటిల్ పాల్గొన్నారు.



ప్రత్యేక ప్రార్థనాలు చేస్తున్న క్రైస్తవులు

## ఘనంగా ఫామ్ సండే వేడుకలు

**షాబాద్, మార్చి 24, ప్రభాతవార్త :** మండల పరిదిలోని మరియాపురం గ్రామంలో ఘనంగా ఫామ్ సండేను జరుపుకున్నారు. ఉదయం గ్రామంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనాలు చేసిన అనంతరం గ్రామంలో తాటి కొమ్మలతో తిరి గారు. ఈసందర్భంగా పలువురు ఫాదర్లు మాట్లాడుతూ....క్రైస్తవ సాంప్ర దాయంలో పవిత్ర ఈస్టర్ ముందు ఆదివారం ఫామ్ డేను జరుపుకుంటామన్నారు. ఫామ్ సండే అనేది తాటి కొమ్మలు లేదా ఇతర స్థానిక చెట్ల కొమ్మలను ఆశీరా ్వదించడం, పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈకార్య క్రమంలో గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## సంకల్పం, సమయవినియోగంతోనే లక్ష్యసాధన



ఏయూ కార్యక్రమంలో రిజిస్ట్రార్ బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థులు

**ఘట్‌కేసర్, మార్చి 24, ప్రభాతవార్త:** కాలం విలువ తెలుసుకొని సంకల్పంతో ముందుకు వెళ్లితే లక్ష్యాలను సాధించుకోవచ్చని ఏయూ రిజిస్ట్రార్ డాక్టర్ బాలాజీ ఉట్ల అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వ విద్యాలయంలో బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు ప్రభవ మేనేజ్‌మెంట్ గేమ్స్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఏయూ రిజిస్ట్రార్ బాలాజీ, ఎగ్జాజినేషన్స్ డీన్ ఎం.ముత్తారెడ్డి, అడ్మిషన్స్ డైరక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావులు పాల్గొని మాట్లాడారు. సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఓటమిని చూసి అధైర్య పడకూడదని రిజిస్ట్రార్ బాలాజీ అన్నారు. పైచదువులు నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని, ఏయూ ఉన్నతమైన విలువ కల్గిన విద్యన అందిస్తుందని ప్రొఫెసర్ ముత్తారెడ్డి అన్నారు. ప్రతిభ కల్గిన విద్యార్థులకు వివిధ రంగాల్లో అనేక అవకాశాలు ఉన్నాయని మహిపతి శ్రీనివాస్‌రావు అన్నారు. మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ వి.విష్ణువందన మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ నుంచి అందిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఏయూఎస్ఓఎం, ఎంబిఏ, బిజినెస్ అనాలిసిస్, ఇండస్ట్రీ ఇమ్మెర్సీవ్ ప్రోగ్రామ్ స్ట్రక్చర్, ప్రాక్టీస్ బేస్డ్ అనాలిటిక్ ప్రోగ్రామ్ ఆఫర్ చేస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమం నిర్వహించిన ఫాకల్టీ కోఆర్డినేటర్స్ ఎ.రాంబాబు, ఎం.మాధవిలను అభినందించారు.

## బిజెపి విజయంకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలి

### మండల ఇంచార్జీ రాముయాదవ్



బిజెపి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రాముయాదవ్

**పూడూరు, మార్చి 24, ప్రభాతవార్త :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ విజయంకోసం ప్రతిఒక్కరు సమన్వయంతో పనిచేయాలని జిల్లా భారతీయ జనతాపార్టీ ఉపాధ్యక్షుడు,పూడూరు మండల ఇంచార్జీ రాముయాదవ్ సూచించారు.ఆదివారం మండలం పరిధిలోని మన్నేగూడలో మండల పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్ అధ్యక్షతన జరిగిన మండల స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.దేశంలో ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రతిఇంటికి అందాయని, ప్రస్తుతం బిజెపివైపే ప్రజలచూపు ఉందని వివరించారు.వచ్చే ఎన్నికల్లో చేవెళ్ల ఎంపి స్థానంనుండి భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న కొండా విశ్వేశ్వరరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేలా కృషి చేయాలని సూచించారు. పార్టీ నాయకుల సహకారంతో పార్టీ అభివృద్ధికోసం అహర్నిషలు కృషిచేస్తానని నూతనంగా ఎంపికైన బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్‌ఫిలీం సెన్సార్‌బోర్డు సభ్యులు మల్లేశంపటేల్,బిజెపి జిల్లాపార్టీ అధికార ప్రతినిధి రవీందర్,మండల పార్టీ ఉపాధ్యక్షులు శ్రీశైలం,మండల ప్రధాన కార్యదర్శులు రాజేష్‌గౌడ్, రాఘవేందర్‌రెడ్డి, జిల్లా పార్టీ నాయకులు వెంకటయ్య,నాయకులు శివరాజ్,పాండు, రవికుమార్,శేఖర్,మల్లేశ్,తదితరులు పాల్గొన్నారు.

## అగి ఉన్న లారీని ఢీకొన్న ద్విచక్రవాహనం .. ఒకరి మృతి

**కొందుర్గు, మార్చి 24, (ప్రభాతవార్త) :** ప్రమాదవశాత్తు ఆగి ఉన్న లారీకి ద్విచక్రవ వామనం ఢీకొని వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందినట్లు ఎస్సై జె.కృష్ణ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం కొందుర్గు పోలీస్‌స్టేషన్ పరిధిలోని చెక్కలోనిగూడెం గ్రామానికి చెందినబొప్పుల రాంచంద్రయ్య (54) ఆదివారం ఉదయం అందాజా 11.45 గంటల సమయంలో తన కుమారుడు మహేష్ హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో ఉన్నందున అతనిని పరామర్శించటం కోసం తన టీవీఎస్ఎక్సాల్ వాహనం పై తన ఇంటి నుంచి కొందుర్గుకు వస్తుండగా మార్గమధ్యంలో గండేటి నర్సింలు వ్యవసాయ పొలం వద్ద ముందుగా వెళ్తున్న లారీ డ్రైవర్ సడన్‌గా బ్రేక్ వేయటంతో లారీని ఢీకొని అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుని తల్లి బొప్పల లక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై వివరించారు. ఈమేరకు కేసు నమోదు చేసి పంచనామ జరిపి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.

## మెదక్ ఎంపిగా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు తథ్యం

### -కాంగ్రెస్ నేత చంద్రం కృష్ణాగౌడ్

**కౌడిపల్లి, మార్చి 24, ప్రభాతవార్త:** రైతుద్రోహి, టిఆర్ఎస్ మెదక్ ఎంపి అభ్యర్థిగా బరిలో దిగిన మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డికి ఓటర్లే తగిన బుద్ధి చెప్పుతారని కాంగ్రెస్ పార్టీ నేత చంద్రం కృష్ణాగౌడు అన్నారు. ఆదివారం ఆయన కౌడిపల్లిలో మాట్లాడుతూ, గతంలో సిద్ధిపేట జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తూనే, టిఆర్ఎస్ ప్రభుత్వంతో కుమ్ముకై అవినీతికి పాల్పడమేగాక రైతుల భూములను గుంజుకున్న దుర్మార్గుడికి ఎంపిగా ఓటమి తప్పదనా న్నరు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్‌ల పైపులైన్లకు భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించడంలో న్యాయం చేయని వెంకట్రాంరెడ్డిని ఓడించడానికి ఆ ప్రాంత రైతులు సిద్దంగా ఉన్నారని చెప్పారు. నియోజక వర్గ ఓటర్లే తన కుటుంబ సభ్యులుగా భావించిన చిలుముల మదన్‌రెడ్డిని మెదక్ ఎంపిగా గెలిపించి నియోజకవర్గాన్ని కానుకగా అందిస్తానని హామి ఇచ్చిన మాజీ ఆర్థిక మంత్రి హరీష్‌రావు నేడు మాట మార్చడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి టిఆర్ఎస్‌లో గుర్తింపు లేకుండా పోతుందని ఆయన్నే నమ్ముకున్న క్యాడర్ కా ంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవ డానికి సిద్దంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలలో ఇప్పటికే ఐదుపథకాలను అమల్లోకి తెచ్చి, ప్రజల అభివృద్ధి కా ంగ్రెస్‌తోనే సాధ్యమని ఆయన తెలిపారు. నేడు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున మెదక్ ఎంపిగా ఎవరిని ప్రకటించినా భారీ మెజార్టీతో గెలిపించుకు తీరుతామని ఆయన ధీమ వ్యక్తం చేశారు.



ఒప్పంద పత్రాలు ప్రదర్శిస్తున్న శాస్రత్తవేత్తలు, యాఏ యాజమాన్యం

## పరిశోధనా అభివృద్ధిలో సహకార ప్రయత్నాల ప్రోత్సాహం

### ఏయూ, సీఎస్ఐఆర్-ఐఐసీటీల మధ్య ఎంఓయు

**ఘట్‌కేసర్, మార్చి 24, ప్రభాతవార్త:** పరిశోధనా అభివృద్ధిలో సహకార ప్రయత్నాలను ప్రోత్సహించడంలో భాగంగా సీఎస్ఐఆర్-ఐఐసీటీ, అనురాగ్ యూనివర్సిటీ మధ్య ఎంఓయు కుదిరింది. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో కేంద్ర ప్రభుత్వ పరిశోధనా స ంస్థ సీఎస్ఐఆర్-ఐఐసీటీ, ఏయూ అవగాహన సహకార ఒప్పందాన్ని స్థాపించాయి. ఏయూ చైర్మన్ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సీఈఓ నీలిమల సూచన మేరకు యాజమాన్యం ఎంఓయూను కుదుర్చుకుంది. కార్యక్రమంలో పాల్గొన్న సీఎస్ఐఆర్-ఐఐసీటీ డైరక్టర్ డాక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ఐఆర్ ముఖ్యశాస్త్రవేత్త కిమ్స్ అధినేత డాక్టర్ రాజేంద్రరెడ్డి, ఏయూ నుంచి రిజిస్ట్రార్ డాక్టర్ బాలాజీ ఉట్ల, ఫార్మసీ డీన్ డాక్టర్ వసుధభక్షి, రసాయనశాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ లింగయ్య నాగరపు, సవితా బెల్వాల్‌లు ఒప్పందంపై సంతకాలు చేసి పత్రాలను మార్చుకున్నారు. ఈఒప్పందం ప్రకారం రెండు సంస్థల మధ్య భాగస్వామ్యాన్ని అధికారికం చేయడమే కాకుండా శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి ఆవిష్కరణలను పెంపొందించడానికి భాగస్వామ్య నిబద్దతను ప్రతిభింభిస్తుందని వారు తెలిపారు.

## రేపు సహకార సంఘం సర్వసభ్య సమావేశం

**ఘట్‌కేసర్, మార్చి 24, ప్రభాతవార్త:** ఈనెల 26న ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం అర్థ సంవత్సర మహాజనసభ నిర్వహించనున్నట్లు మేనేజింగ్ డైరక్టర్ ఎం.కరుణాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఘట్‌కేసర్‌లోని నారాయణగార్డెన్స్‌లో మంగళవారం ఉదయం 11 గంటలకు సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిధిగా యూబిఐ కోఠి రీజియన్ హెడ్ కళ్యాణవర్మ, మేడ్చల్ డీసీఓ కె.రాజేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు. సొసైటీ సభ్యులు, రైతులు సకాలంలో హాజరై సభ సజావుగా జరిగేలా సహకరించాలని ఎండి కోరారు.

## సెలూన్ షాప్‌లో కరెంటు బిల్లు కట్టమని ఒత్తిడి

### నాయీ బ్రాహ్మణులకు ఉచిత కరెంటు ఉత్తిదేనా..?

### రేపు మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణుల సమావేశం

**మొయినాబాద్, మార్చి 24 ప్రభాతవార్త:** నాయీ బ్రాహ్మణులకు గత ప్రభుత్వం ఇచ్చిన సెలూన్లకు ఇచ్చిన ఉచిత కరెంటు సదుపాయం ఇప్పుడు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ బిల్లులు చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారు. ప్రభుత్వం మారింది కనుక ఇక నాయీ బ్రాహ్మణులకు ఉచిత కరెంటు ఉత్తిదేనా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు తమ పరిస్థితి ఏమిటని ఆందోళన చెందుతున్నారు. కరెంటు బిల్లులు చెల్లించకపోతే హెయిర్ సెలూన్లకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వైర్లు కట్ చేస్తున్నారని అంటున్నారు. ఈ సందర్భంగా రం గారెడ్డి జిల్లా నాయీబ్రాహ్మణ జనశక్తి సంఘం అధ్యక్షుడు నరసింహనాయి మంగళవారం నాడు మండల కేంద్రానికి నాయీ బ్రాహ్మణులు అంతా తరలి రావాలని ఆదివారం పిలుపునిచ్చారు. మండలంలోని శివాలయం గుడి దగ్గరకు హాజరు కావాలని, అక్కడ సమావేశమై అన్ని అంశాలను చర్చించుకుందామని తెలిపారు. తమ హక్కులను కాపాడుకునేందుకు, ఉచిత విద్యుత్‌ను తిరిగి పొందేందుకు ప్రతి గ్రామం నుంచి నాయీ బ్రాహ్మ ణులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మండల నాయకులు

**బొంరాస్‌పేట్,మార్చి 24ప్రభాతవార్త** తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశా రు. ఆదివారం హైద్రాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని ఆయన స్వగృహంలో వారు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందించారు. మండలంలో వివిధ గ్రామాల అభివృద్ధికి సంభందించిన అంశాలను సీఎం దృష్టికి తీసుకువెళ్ళినట్లు ఎంపీటీసీ భీమ్‌రెడ్డి తెలిపారు.అలాగే నాగిరెడ్డిపల్లి గ్రామం నుంచి దేవనూర్ గ్రామం వరకు బీటీ రెండు వరుసల రోడ్డు మంజూరీ కోసం ప్రతిపాదనలు అందించినట్లు తెలిపారు.అలాగే కొతూఊర్రు అనుబంధంగా ఉన్న తండాల్లో సీసీ రోడ్ల నిర్మాణాం కోసంకోటి రూపాయలు మంజూరీ చేయాలని సీఎంకు వినతిపత్రం అందించినట్లు పేర్కొన్నారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి గ్రామాల అభివృద్ధితో పాటు తండాల అభివృద్ధికి సహయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా యువజన సంఘాల అధ్యక్షులు బాల్‌రాజ్,మాజీ సర్పంచ్ బాలప్ప,మాజీ ఉపసర్పంచ్ చందు, ఎన్నమీదితండా ఉపసర్పంచ్ మోహన్,ఎన్‌యూఎస్ అధ్యక్షులు పవన్, వార్డు సభ్యులు రాము,యూత్ సభ్యులు నరేందర్,సాయిలు,కురవ భాస్కర్ తదితరులు సీఎంను కలిశారు.

## కస్తూర్‌పల్లి పోలీస్ చెక్‌పోస్టులో పోలీసుల తనిఖీలు

### కారులో అక్రమంగా తరలిస్తున్న రూ.2లక్షలా 88వేలు పట్టివేత



పోలీసులు పట్టుకున్న నగదు

**కొడంగల్,మార్చి 24ప్రభాతవార్త** తెలంగాణా-కర్నాటక రాష్ట్రాల సరిహద్దు వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోని కస్తూర్‌పల్లి అంతరాష్ట్ర పోలీసు చెక్‌పోస్టు దగ్గర పోలీసులు వాహానాలను తనిఖీ చేస్తుండగా కారులో అక్రమంగా తరలిస్తున్న రూ.2లక్షల88వేల నగదును పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై భరత్‌రెడ్డి తెలిపారు.ఎస్సై కథనం మేరకు..ఆదివారం రాత్రి కస్తూర్‌పల్లి పోలీస్ చెక్‌పోస్టు దగ్గర వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో కర్నాటక రాష్ట్రం నుంచి హైద్రాబాద్ వెళ్తున్న కారులో రూ.2లక్షల 88వేల నగదును పట్టుకోవడం జరిగిందన్నారు.తరలిస్తున్న నగదుకు సంబందించి ఎలాంటి అధారాలు లేకపోవడంతో పట్టుకున్న నగదును సీజ్ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు ఎన్నికల నిబంధనలకు మేరకు ఎవరైనా రూ.50వేలకు మించి నగదును తీసుకెళ్తే వాటిని సంభందించిన సమగ్ర ఆధారాలు చూపాల్సి ఉంటుందని ఎస్సై భరత్‌రెడ్డి అన్నారు.